www.suryaa.com
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
శుక్రవారం 19 జూలై 2024
పేజీలు : 14




## కన్న కూతురిపై కసాయి తండ్రి అఘాయిత్యం

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 18)ః సభ్య సమాజం తలదించుకునేలా కన్న కూతురిపైనే ఓ తండ్రి అఘాయిత్యానికి ఒడిగట్టిన అమానవీయ ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఓ కుటుంబం మేడిపల్లి సాయినగర్లో కొంత కాలంగా నివసిస్తోంది. మద్యానానికి బానిసైన అతడిని భార్య వదిలి వెళ్లింది. దీంతో అతడు తన తల్లితో ఉంటూ పన్నెండేళ్ళ కూతురును హాస్టల్లో చేర్చడంతో అక్కడే చదువుకుంటోంది. అయితే ఆ బాలిక జ్వరంతో బాదపడుతుండడంతో తండ్రి ఆమెను ఇంటికి తీసుకు వచ్చాడు. కాగా బుధవారం రాత్రి మద్యం మత్తులో కళ్లు మూసుకుపోయి కన్న కూతురిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న సమీపంలో నివసించే మహిళ ఒకరు మేడిపల్లి పోలీసులకు సమాచారం చేరవేసింది. దీంతో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి విచారణ జరుపుతున్నామని మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి తెలిపారు.

# తొలి విడత రైతు రుణమాఫీ



- ఏక కాలంలో లక్ష వరకు రుణమాఫీ నిధులు విడుదల
- ఖాతాల్లోకి నిధులు రావడంతో ఆనందంలో అన్నదాత
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడిన సీఎం రేవంత్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూలై 18) : రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన రైతు రుణమాఫీ-2024 కార్యక్రమం గురువారం నాడు అట్టహాసంగా ప్రారంభమైంది. మిగతా 2లో




## ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం రుణ మాఫీ

### వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూలై18)ఃతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గైడ్ లైన్స్ ప్రకారం చేపట్టిన రైతు రుణ మాఫీ ద్వారా జమ అయ్యే ఋణం రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా నేరుగా రైతులకు చేరేలా బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.గురువారం కల్లెక్టరేట్ కాన్ఫరెన్సు హాలులో బ్యాంకర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో పరిగి శాసన సభ్యుడు రాంమోహన్ రెడ్డి , అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో తొలి విడతగా 46,633 మంది రైతులకు గాను 256.26 కోట్ల రూపాయలు రైతులకు రుణ మాఫీ లభించనుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్ట కుండ వారి ఖాతలో జమ అయిన రుణమాఫీ రూపాయలను నేరుగా రైతులకే అందేటట్లు చూడాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి రైతు వేదికలో రైతుల యొక్క లిస్టు డిస్ప్లే చేయాలన్నారు. రైతులకు సంబంధించిన 1 బి, అధార్ కార్డు , భూమికి సంబంధించిన పాస్ పుస్తకం తదితర డాకుమెంట్స్ తీసుకొని రెన్యూవల్ కోసం బ్యాంకు కు రావాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో కూడా రైతులకు సంబంధించి వివరాలతో కూడిన బ్యానర్లు ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారికి ఆదేశించారు. 30 రోజు లపాటు వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉండి రైతు రుణమాఫీ రైతులకు చేరేలా చూడాలన్నారు. లిస్టులో రైతుల పేర్లు లేని యెడల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రుణమాఫీ సహాయ కేంద్రం టోల్ ఫ్రీ నెంబర్లకు 9989291049, 9000470989 సంప్రదించాలన్నారు.ఈ సమావేశంలో ఎల్‌డిఎం యాదగిరి, ఎస్బిఐ రిజినల్ మేనేజర్ పల్లం రాజు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణా గ్రామీణ బ్యాంకు, కోపరేటివ్ బ్యాంకు, ఇతర బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాను అడ్డుకున్న గ్రామస్థులు
# సూర్య కథనానికి స్పందన

- అధికారులు అంజాన్ కొడితే...
- స్పందించిన గ్రామ ప్రజలు
- కోట్ల విలువైన భూమిని కాపాడేందుకు యత్నం

మొయినాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 18) : విలువైన ప్రభుత్వ భూమి కబ్జా అవుతున్నా... తమకేమీ పట్టదన్నట్లు వ్యవహరించిన రెవెన్యూ అధికారుల తీరు ఆశ్చర్యానికి గురిచేసింది. మిగతా 2లో



## జాడలేని ఇరిగేషన్ అధికారులు...

### నాలాలు కబ్జా చేస్తున్నా మౌనం వహిస్తున్న అధికారులు...



4 లో

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించండి

- ప్రతి వార్డులోనూ కౌన్సిలర్లు అందుబాటులో ఉండండి
- అధికారులు, సిబ్బంది పనుల పట్ల అలసత్యం చేయవద్దు
- బోనాల పండుగకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడండి
- మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశంలో సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 18):జల్ పల్లి మున్సిపాలిటీలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి,డెంగ్యూ వ్యాధి నివారణకు చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మున్సిపల్ అధికారులకు సూచించారు.జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో గురువారం డెంగ్యూ వ్యాధి నివారణలో భాగంగా మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 28 వార్డులలో పారిశుధ్యం పై అధికారులు,సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి డెంగ్యూ మలేరియా లాంటి రోగాలు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు.రోడ్లపై ఎక్కడ కూడా ప్రజలు చెత్త వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.చెత్త ఆటో ట్రాలీలు చెత్త సేకరించేందుకు ప్రతి వీధిలోను,ప్రతి ఇంటికి వెళ్లే విధంగా చూడాలన్నారు.చెత్త ఆటో ట్రాలీలు తక్కువ ఉన్నచోట మరి కొన్ని ఆటో ట్రాలీలను పెంచే విధంగా కాంట్రాక్టర్ కి సూచించాలన్నారు.అలాగే స్థానిక కౌన్సిలర్లు కూడా రోడ్లపై చెత్తను వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.జల్ పల్లి మున్సిపాలిటీలోని వార్డులు, కాలనీలను శుభ్రంగా ఉంచుకుంటే ప్రజలు రోగాల బారిన పడకుండా ఉంటారని అన్నారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బంది రాకుండా శానిటేషన్ మీద ప్రత్యేక శ్రద్ధ వహించి, డెంగ్యూని అరికట్టాలని అధికారులకు ఆదేశించారు. బోనాల పండుగ సమీపిస్తున్న సందర్భంగా రోడ్లపై ఎక్కడ కూడా మురుగునీరు ఆగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.గల్ఫర్ మెషిన్, సిబ్బంది కొరత లేకుండా అధికారులు పనులను సమీక్షించాలన్నారు.రోడ్లపై చెత్త ఉన్నచోట పందులను రాకుండా,జనవాసాలకు దూరంగా ఉండే విధంగా పందులను పెంచే వారికి సూచనలు చేయాలన్నారు.స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఉదయం 5:గంటల నుంచి పది రోజులు కౌన్సిలర్లతో కలిసి నేనే స్వయంగా సిబ్బంది పనితీరును గమనిస్తానన్నారు.అదేవిధంగా స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా సాది,వైస్ చైర్మన్ ఫరానా నాజ్, మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి,జల్ పల్లి మున్సిపల్ బిఆర్ఎస్ కో ఆప్షన్ సభ్యులు సూర్ రెడ్డి కృష్ణారెడ్డి,కౌన్సిలర్లు షేక్ ఫమీద అఫ్జల్,కె లక్ష్మీనారాయణ,పల్లపు శంకర్,యాహియ,అహ్మద్ కసాది, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల జనార్ధన్,షర్ఫుద్దీన్ హమేద్,యంజల అర్జున్,మన్నాన్,మున్సిపల్ అధికారులు,శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు రుణమాఫీ చేయడం పట్ల సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైతులు**

శంకర్పల్లి మేజర్ న్యూస్( జూలై 18) ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేయడం సంతోషకరమని పిఏసిఎస్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం రోజున మొదట విడతలో భాగంగా ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా మహాలింగాపురం గ్రామంలో రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి వర్గానికి అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు అందించడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్ రెడ్డి, లక్ష్మారెడ్డి,



శంకర్, ఖాజా ఖాన్, రవీందర్, శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, చింటూ పాల్గొన్నారు.

# తొలి విడతత రైతు రుణమాఫీ



**మొదటిపేజీ తరువాయి...** రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని సచివాలయం నుండి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో భేటీ అయ్యారు. ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో పంట రుణాల మాఫీ చేయడం పట్ల రైతులు హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా వివిధ జిల్లాల రైతులు రుణమాఫీ అమలులోకి తెచ్చి రైతాంగానికి ఎనలేని భరోసా అందించారని ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ, రుణమాఫీ ద్వారా రైతుల ఖాతాలలో రూ. 31 వేల కోట్లు జమ చేస్తున్నామని తెలిపారు. మొదటగా లక్ష రూపాయలలోపు రుణాలను మాఫీ చేయడం ద్వారా గురువారం ఒక్క రోజే రాష్ట్ర వ్యాప్తంగా రూ.6098కోట్ల రూపాయల నిధులను రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేశామని వివరించారు. రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ హామీని అమలు చేస్తున్నామని అన్నారు. అన్నదాతకు మేలు చేకూర్చే అవకాశం లభించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని 16 సంవత్సరాల తన రాజకీయ ప్రస్థానంలో ఇదెంతో సుదినమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. ఏకకాలంలో రుణమాఫీ అమలు చేయడం ద్వారా తెలంగాణ రాష్ట్రం యావత్తు దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రైతును రాజు చేయడమే తమ ప్రభుత్వ సంకల్పం అని సీఎం స్పష్టం చేశారు.

రంగారెడ్డి జిల్లా కు చెందిన 12 మంది రైతులు మల్లపెద్ది చెన్నమ్మ, జర్పుల శంకర్, కృత్రమోని మల్లయ్య, గొడుగు చెన్నయ్య, చింతకింది భిక్షపతి, బండి జగదంబ, సబావత్ చందర్, ఎర్ర ఆండాలు, మరమోని యాదమ్మ, అరకోటం శారద, విత్యాల అండాలు, మల్లగారి మాణిక్య రెడ్డి లకు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణ మాఫీ చెక్కులను అందజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో శంషాబాద్ మండలం, మల్కాపురం గ్రామంలోని మార్కెట్ కమిటీలో గల రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ శశాంక పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక రైతులను పలకరించి రైతుల పంట రుణాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 49,741 మంది రైతులకు లక్ష లోపు రుణమాఫీ ద్వారా 278 కోట్ల 6 లక్షలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గీత రెడ్డి, చైర్మన్ బూర్కుంట సతీష్, రాజీవ్ గాంధీ పంచాయత్ రాజ్ సంఘటన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్, రైతులు, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

★ వ్యవసాయ కార్మిక సంఘం మండల అద్యక్షులు ఆవుల యాదయ్య

★ నాలుగవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



మంచాల, మేజర్ న్యూస్ (జులై 18) : మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అద్యక్షులు ఆవుల యాదయ్య డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చేపట్టిన మధ్యాహ్న భోజన కార్మికుల రిలే నిరాహార దీక్షలు గురువారానికి నాలుగవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా రిలే నిరాహార దీక్షలకు ఆవుల యాదయ్య మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్నా , మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు చెల్లించడం లేదని, ప్రభుత్వం ఉద్యోగులకు ప్రతినెలా ఐదో తేది లోపు వేతనాలు చెల్లిస్తుంది కానీ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు అప్పులు చేసి వంట చేస్తూ పిల్లలకు భోజనాలు పెడుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా కోశాధికారి చింతకింది సరిత, నాయకులు అలివేలు, యాదయ్య, జంగమ్మ, పద్మ, కలమ్మ, లక్ష్మమ్మ, మత్రు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు

**- హర్షం వ్యక్తం చేసిన రైతులు**



షాబాద్ మేజర్ న్యూస్ (జూలై 18) :షాబాద్ మండల కేంద్రంలో గురువారం సాయంత్రం రైతు వేదికలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు రుణమాఫీ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, నరేందర్ రెడ్డి,ఎంపీడీవో అపర్ణ,వ్యవసాయ అధికారులు వెంకటేష్,రాజేశ్వరి, ఎం డి అన్వర్, మాజీ ఎంపిటిసి లు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కబ్జాను అడ్డుకున్న గ్రామస్థులు

## సూర్య కథనానికి స్పందన

**మొదటిపేజీ తరువాయి...** అధికారులు అంజానీ కొడుతూ మూడు రోజులు గడిపేస్తే... అది చూసిన గ్రామస్తులు స్పందించారు. ప్రభుత్వ భూమిలో మొక్కలు నాటుతూ... పార్క్ పేరుతో కబ్జా చేస్తున్నారనే అంశంపై రూ.20 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జా జేసే కుట్ర అనే శీర్షికతో సోమవారం నాడు నేటి దినపత్రిక సూర్య వెలుగులోకి తెచ్చింది. దీనికి రెవెన్యూ అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాకపోగా... వెటకారపు మాటలతో కాలం గడిపేశారు. కానీ కొంత ఆలస్యమైనా... నిరుపేదలకు ఇవ్వాల్సిన భూమిని ఎవ్వరో కబ్జా చేస్తే... ఎలా ఊరుకుంటామని చిల్కూరు గ్రామస్తులు, పలు పార్టీల నాయకులు, మాజీ వార్డు సభ్యులు నాయకులు స్పందించారు. గ్రామస్తులతో కలిసి ప్రభుత్వ భూమిలో పాతిన మొక్కలను గురువారం పీకేశారు. దీంతో కొంత ఉద్రిత్త వాతావరణం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న చేవెళ్ల ఏసీపీ కిషన్ గౌడ్ చిల్కూరు గ్రామస్తులను మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి... సర్ది చెప్పి పంపించాడు. ప్రభుత్వ ఆస్తులను అధికారులే కాపాడుతారని, ఎలాంటి గొడవలకు పోవద్దని గ్రామస్తులకు నచ్చజెప్పారు.

### సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఆర్ఎంపీ డాక్టర్లు



మొయినాబాద్, మేజర్ న్యూస్ (జూలై 18) : ఎన్నో రోజు లుగా ఎదురు చూస్తున్న ఆర్. ఎం.పి పి.ఎం.పి డాక్టర్లకు శిక్షణ ఇచ్చి గుర్తింపు కార్డులు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం అర్షనీయమని ఆర్ఎంపీ యూనియన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ జగన్ అన్నారు బుధవారం మండల కూడలిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండలంలోని అన్ని గ్రామాల ఆర్ఎంపీలు పీఎంపీ డాక్టర్లు కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి సేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్ రా యూనియన్ అధ్యక్షులు రామచందర్ సెక్రటరీ మహిపాల్ వీరేందర్ ప్రభాకర్ సుధాకర్ గౌడ్, కృష్ణారావు సీఎం చారి చంద్రశేఖర్ గౌడ్ శశికర్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**యువతకు కలెక్టర్ శశాంక సూచన**



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూలై 18) : గ్రామీణ ప్రాంతాల్లోని యువ త ఒక్క చదువులోనే కాకుండా... క్రీడల్లోనూ రాణించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ గారి చాంబర్లో తనను కలిసిన జిల్లా, రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలలో సత్తా చాటిన విద్యార్థులను అభినందించారు. తెలంగాణ రాష్ట్ర స్థాయిలో గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి విద్యార్థిని, విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు గత మూడు రోజుల నుంచి రూరల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా హనుమకొండ రంగస్థాయి పేటలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని వాసవి జూనియర్ – ఒకేషనల్ కళాశాల, డిఆర్డిఏ స్కీమ్ లో ఉన్న విద్యార్థులు మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడం అభినందించదగ్గ విషయం అని కొనియాడారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో వారి ప్రతిభను కనబర్చుకోవడం కోసం ఎల్లవేళలా విద్యార్థులు ప్రతిభా చాటాలని తెలిపారు. ప్రథమ స్థాయిలో నిలిచిన విద్యార్థులకు సూచిస్తూ చదువుతో పాటు, విద్యార్థులకు నైపుణ్యం పెంపొందించే ప్రతి కార్యక్రమంలో క్రీడా, సైన్స్ లో జరిగే కల్చరల్ అక్టివిటీస్ లో భాగస్వాములు కావాలని తెలిపారు. విద్యర్థులకు ఉన్నత విద్య ఎంత అవసరమో క్రీడా కూడా అంతే అవసరమని తెలిపారు. ఈ అభినందన కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాఖ, డిప్యూటీ డైరెక్టర్ రామారావ్, వాసవి కళాశాల డైరెక్టర్, కళాశాల ప్రిన్సిపల్ మంగులాల్, కాలేజీ వ్యాయామ ఉపాధ్యాయులు, కాలేజీ ఉపాధ్యాయులు, రవి, వాసవి కళాశాల క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు



యాచారం మేజర్ న్యూస్ ( జులై 18): మండల పరిధిలో చౌదర్ పల్లి రైతు వేదికలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేర కు రైతు రుణమాఫీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు, రైతుల ఖాతాదారులు నేరుగా డబ్బులు జమ చేయడం కార్యక్రమాన్ని జడ్పీ, సీఈ ఓ కిషన్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ పద్మజ రమణి ముఖ్య అతిథులుగా హాజరై వీక్షించారు. గురువారం అనంతరం.. ఈ కార్యక్రమం లో భాగంగా రైతులు మండలంలోని 1854 మంది రైతులు మొదటి విడతలో 10.44 కోట్లు రుణమాఫీ చేయడం హర్ష వ్యక్తం చేశారు. రైతు వేదికలు రైతులందరూ కలిసి సంబరాలు జరుపుకున్నారు. ప్రతి ఒక్క రైతు రుణమాఫీని సద్వినియం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పి ఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్ పాల్గొన్నారు.

# జాడలేని ఇరిగేషన్ అధికారులు...

## నాలాలు కబ్జా చేస్తున్నా మౌనం వహిస్తున్న అధికారులు...





మణికొండ, మేజర్ న్యూస్(జులై 18)ః మణికొండ మున్సిపల్ పరిధిలోని పందెం వాగు మణి కొండ మున్సిపల్‌లో పంచవటి కాలనీ మీదుగా నెక్నాంపూర్ చెరువులోకి వెళ్తున్న ఈ మార్గంలో ఉన్న తిరుమల హిల్స్ వాహీద్ కాలనీలో నాలాలో నిర్మాణాలు చేస్తున్నారు. మణి కొండలో బుల్కాపూర్ నాలాపై నిర్మాణం చేస్తున్న వారితో నీటి పారుదల శాఖ అధికారులు పైసల దందా చేస్తున్నారు. బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేయకుండా అడ్డుకోవాల్సిన ఇరిగేషన్ అధికారులు ఏకంగా నాలాకు అడ్డుగా నిర్మాణాలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. పెద్ద పెద్ద వర్షాలు కురిస్తే రోడ్డుపై కాలనీలలో పడవలు వేసుకొని తిరిగే పరిస్థితి ఏర్పుడుతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి దుస్థితికి కారణం కొందరు అవినీతి అధికారులకు చెందుతుందని ప్రకృతి ప్రేమికులు ఆందోళనకు గురౌవుతున్నారు. ఇరిగేషన్ అధికారులు మాములు మత్తులో జోగుతూ నాళాలు చెరువులు కబ్జాలకు గురౌవుతున్నా పక్క చూపులు చూస్తూ వెళుతూ కొట్లు దండుకుంటున్నారు. నాళాలు, చెరువులు మింగుతున్న వారి నుండి చెరువులు నాలాలు కాపాడి ప్రకృతి ఆగ్రహానికి గురి కాకుండా చూడాలని పలువురు స్థానికులు కొరుతున్నారు.

# భవిష్యత్తు తరాల కోసం మొక్కలు నాటాలి

## మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 18) : ప్రజలందరి సహకారంతోనే వన మహోత్సవం కార్యక్రమం విజయవంతమవుతుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ వ్యాఖ్యానించారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని ఎంతో దూర దృష్టితో చేపట్టినట్లు వివరించారు. గురువారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పోలీసు అకాడమీలో వన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పాల్గొని పోలీసు ఉన్నతాధికారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మన పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంటుందన్నారు. పర్యావరణ సంరక్షణలో అందరూ భాగస్వాములు కావాల్సిందేనని వివరించారు. మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే భవిష్యత్తు తరాలకు మంచి పర్యావరణాన్ని అందించిన వారమవుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కేఆర్‌కే ప్రసాద్‌రావు, అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్‌రావు, ఇన్‌స్పెక్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం : చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జులై 18) ః రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. రైతులకు రూ.2లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో గురువారం చేవెళ్లలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం రైతు వేదికలో సీఎం సందేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో ఎంతోమంది రైతులకు మేలు చేకూరిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉండాలన్నారు. రైతులకు రుణమాఫీ చేసిన నేపథ్యంలో అన్ని గ్రామాల్లో పండుగలా వేడుకలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో సాయిరాం, ఏడీ రమాదేవి, ఎంపీడీవో హిమబిందు, వ్యవసాయాధికారి తులసి, నాయకులు జనార్దన్‌రెడ్డి,కృష్ణారెడ్డి, వసంతం, వీరేందర్‌రెడ్డి, పెంటయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రైతులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా రుణమాఫీ సంబురాలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ ( జూలై 18): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామి మేరకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీని గురువారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మాడ్గుల మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సూధిని శరత్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమీపంలోని కేంద్ర మాజీ మంత్రి దివంగత సూధిని జైపాల్‌రెడ్డి విగ్రహం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, మాజీ ఎంపిటిసి ముదెంటి దేవయ్యగౌడ్, రేవంత్‌మిత్రమండలి మండల అధ్యక్షులు జింకల భాస్కర్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, రైతులు హాజరయ్యారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం గావించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల కష్టాలు, ఇబ్బందులు తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏక కాలంలో రెండు లక్షల రూపాయల పంట రుణాలను మాఫీ చేసి ఇచ్చిన మాట నిలుపుకుంటున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ప్రతి హామిని తూచా తప్పక అమలుచేస్తుందని ఉద్ఘాటించారు. అంతకుముందు రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అనుకూలంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడితాండ మాజీ సర్పంచ్ కాట్రావత్ స్వప్నసురేష్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు జడల అంజయ్య, పల్లె జంగయ్యగౌడ్, శ్రీనుబావోజీ, చందునాయక్, బావండ్లపల్లి నర్సింహ్మా, ఎన్ఎస్‌యుఐ నాయకులు మారెపల్లి శివగౌడ్, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభివృద్దే లక్ష్యం - క్రీడా ప్రాంగణానికి కృషి చేస్తా : ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూలై 18 ): ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల అభివృద్దే లక్ష్యం అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కొందుర్గు మండల పరిధిలోని ముట్పూర్ జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పిన11 మంది ఉపాద్యాయులు బదిలిపై వెళ్ళిన ఉపాద్యాయులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅథిదిగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి హజరై మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అభ్యసిస్తారని అన్నారు. నూతనంగా వచ్చిన ఉపాద్యాయులు చెప్పిన పాఠ్యంశాలను శ్రద్దగా విని అంచెలంచెలుగా ఎదగాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకుని గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తీసుకరావాలి అని విద్యార్థులకు వివరించారు. క్రీడా ప్రాంగణానికి చుట్టు పిన్సింగ్ వేయిస్తానని తెలిపారు. బదిలిపై వెళ్ళిన ఉపాద్యాయులను పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోఎమ్ఈఓ కిష్టారెడ్డి,టీచర్ శేఖర్‌గౌడ్, మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్, విశ్రాంతి ఎంపిడిఓ డాక్టర్ ఆంజనేయులు, రామకృష్ణ, యాదయ్యగౌడ్, రాములు,ఉపాద్యాయులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, నాయకులు, తదితరులు పాల్గోన్నారు.



# నాలుగవ రోజుకు చేరిన మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 18) : మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలు తెలంగాణ ప్రభూత్వం తీర్చాలని గత నాల్గు రోజులుగా శంషాబాద్ మండల కార్యాలయం ముందు నిరవదిక సమ్మె నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మధ్యాహ్న భోజన కార్మిక సంఘం అధ్యక్షులు అలివేలు పాల్గొని ఈ నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలియ చేశారు. మా సమస్యలు సమ్మె ఆగబోదని ఈ సందర్భంగా అన్నారు.

# చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూలై 18 ) : చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దాం అని అంగన్‌వాడి సూపర్‌వైజర్, సిడిపిఓ నాగమణి అన్నారు. గురువారం మండల పరిధిలోని మహదేవ్‌పూర్ బైరమ్‌పల్లి అంగన్‌వాడి సిడిపిఓ నాగమణి ఆద్వర్యంలో అమ్మబాట అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ... అంగన్‌వాడి టీచర్ చిన్నారులతో, ఆటపాటలతో చక్కటి చదువును నేర్పించాలని అన్నారు. అంగన్‌వాడి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతి రోజు స్కూల్‌కు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు విద్యార్థులు చిన్నారులు పాల్గోన్నారు.

# రైతు రుణమాఫీని పక్కాగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 18)ః అర్హులైన రైతులకు రుణమాఫీ పథకం అందేలా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు బ్యాంకులు, సహకార సొసైటీ బ్యాంక్ అధికారులు ప్రభుత్వం అందిస్తున్న రుణ మాఫీ అమలు పై పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం రోజున విసి మీటింగ్ హాల్ నుండి వ్యవసాయ, బ్యాంక్ అధికారులు, డి సి సి బ్యాంక్ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల బ్యాంక్ అధికారులతో కలసి రైతు రుణమాఫీ పథకం కార్యక్రమం పై తీసుకోవలసిన చర్యల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో డిసెంబర్ ,12 ,2018 తేదీన తర్వాత మంజూరైన లేక రెన్యువల్ అయిన పంట రుణాలకు,డిసెంబర్ 9, 2023 నాటికి బకాయి ఉన్న పంట రుణాలు తీసుకున్న రైతులకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. జిల్లా లో మొదటి విడతలో 2,667 మంది రైతు కుటుంబాలకు 12 కోట్ల 53 లక్షలు రుణమాఫీ పథకం అందజేయడం జరిగిందన్నారు. క్రాఫ్ట్ లోన్ కు అర్హులైన వారికి మొదటి విడత లో లక్ష రూపాయలు రైతు ఖాతాలో రెన్యువల్ చేయాలని కలెక్టర్ అన్నారు. రెండవ విడత 1లక్షా, 50 వేల వరకు, మూడో విడత రెండు లక్షల వరకు దశలవారీగా రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందన్నారు. రైతు రుణమాఫీ పథకం పై రైతులకు సందేహాలు ఏమైనా ఉంటే జిల్లాలో వ్యవసాయ శాఖ కార్యాలయంలో (గ్రీవెన్స్ సెల్) ఏర్పాటు చేసి రైతులకు సంబంధిత అధికారులు నివృత్తి చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు బ్యాంక్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. మొదటి విడత లో రెన్యువల్ కాని వారు రెండవ, మూడవ విడతలలో రెన్యువల్ చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం అమలు కోసం ప్రతి బ్యాంకులో ఒక ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్రాఫ్ట్ లోన్ రెన్యువల్ విషయంలో ఎలాంటి పొరపాటు లేకుండా చూడాలని బ్యాంక్ అధికారులకు ఆదేశించారు. బ్యాంకు నోడల్ అధికారులు తమ సంబంధిత బ్యాంకు యొక్క పంట రుణాల డేటాను డిజిటల్ సంతకం చేయాలన్నారు. రుణమాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి రేఖ మేరీ, ఎల్ డి ఎం శ్రీనివాసులు, బ్యాంక్ మేనేజర్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం పోట్రూ

# మాట తప్పం.. మడమ తిపం...

## ఇచ్చిన హామి మెరకు రెండు లక్షల రుణ మాఫి

### కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుక్షుడుటి. సురేశ్‌యాదవ్.



పాలభిషేకం చేస్తున్న నాయకులు

మర్పల్లి మేజర్‌న్యూస్ (జులై18)కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామి మెరకు మాట తప్పం,మడమ తింపమనీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మెరకు ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరగుతుందనీ మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి.సురేశ్‌యాదవ్ పేర్కోన్నారు.రెండు లక్షల రుణమాఫీలో భాగంగా మొదటి విడుతగా లక్ష రూపాయల రుణమాఫీమొదటి విడుతగా విడుదల చేయడంతో సి.ఎం రేవంత్‌రెడ్డి,స్పీకర్ జీ.ప్రసాద్‌కుమార్ చిత్ర పటానికి మండల కాంగ్రెస్ నాయకులు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాటల పార్టీ కాదనీ చేసేదే చెప్తుతాం,చెప్పేదేచేస్తామనీ గత అసెం బ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామి మెరకు రైతుల రెండు లక్షల రుణ మాఫీ గస్టు 15 లోగా చేయడం జరుగుతుందనీ మొదటి విడుతో ఎవ్వరి పేరు రాలేదనీ దిగులు పడ వద్దనీ విడుతల వారిగా ప్రతి రైతు రెండులక్షల రుణమాఫీ జరుగుతుందనీ ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్-2 అధ్యక్షులు ఎంకృష్ణారెడ్డి, నాయకులు సుభాష్‌యాదవ్,ఎం రామేశ్వర్, ఫస్సీ,మండల వర్కింగ్ ప్రసిడెంట్ రాచన్న రఫీ,న ర్సిహ్మయాదవ్, లక్ష్మారెడ్డి,మధూకర్‌రెడ్డి,తధితరులు పాల్గోన్నారు.

# ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నాం...

- చేతకాని హామీలు ఇవ్వం.. చెప్పిన హామీలు చేస్తాం
- రైతు రుణమాఫీ సంబరాల్లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



కోటిపల్లిలో రైతు రుణమాఫీ సంబరాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

కోటపల్లి,మేజర్ న్యూస్ (జూలై 18): రైతు పక్షాన నిలబడి రైతులకు అండదండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికల హామీలో భాగంగా రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో చేసి రైతులకు అండగా నిలుస్తామని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ మొదటి విడత కార్యక్రమంలో భాగంగా కోటపల్లి మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆయన రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు సామాన్య ప్రజలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీని, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని, అందులో భాగంగానే రెండు లక్షల రుణమాఫీ రైతులకు అందించే ఇవాల్టి నుండి లక్ష రూపాయి రుణమాఫీతో ప్రారంభించడం జరిగిందని జూలై 30వ తేదీ లోపు 1,50,000, పూర్తిచేసి ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీని పూర్తి చేస్తామని అన్నారు. అనంతరం గృహజ్యోతి, సబ్సిడీ గ్యాస్ తదితర హామీలను కూడా వెంటవెంటనే పూర్తి చేస్తామని అన్నారు. అనంతర రాంపూర్ రైతు వేదికలో మధ్యాహ్నం మూడు గంటలకు రైతు రుణమాఫీ సంబరాలు భాగంగా ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో రైతులు పాల్గొని సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు తప్పకుండా చేసి తీరుతుందని, గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన రుణమాఫీ ని ఏకకాలంలో చేసి రైతులకు అండగా నిలిచిందని రైతులు టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి రైతులతో కలిసి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.



రాంపూర్ రైతు వేదికలో సీఎం ప్రసంగాన్ని వీక్షిస్తున్న రైతులు, నాయకులు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జూలై 18): బొంరాస్‌పేట్, దుద్యాల మండల కేంద్రాల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రైతు రుణమాఫీ పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్, ఆవుటి శేఖర్ మాట్లాడుతూ రైతు రుణమాఫీ దేశ చరిత్రలో నిలిచిపోతుందని, గత బీఆర్ఎస్ పాలనలో రైతులను రుణమాఫీ పేరుతో తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి రైతుల పక్షపాతిగా రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాల అమలుతో మేలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామచంద్రారెడ్డి, జయక్రిష్ణ, వెంకట్రాములుగౌడ్, నర్సిములునాయుడు, హాజీబాబా, దేశ్య నాయక్, డాక్యానాయక్, కిష్టప్ప, మల్లికార్జున్, సంతోష్, మల్లేశం, బాల్‌రాజ్‌గౌడ్, మైపాల్, నర్సిములుయాదవ్, ఎల్లప్ప తదితరలుఉ పాల్గొన్నారు.



# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- రుణమాఫీపై హర్షం వ్యక్తం చేసిన రైతులు, నాయకులు



వీడియోకాన్ఫరెన్సులో పాల్గొన్న రైతులు,నాయకులు.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(జూలై18)ఃఒక లక్ష రూపాయల వరకు రైతు రుణమాఫీ చేసినందుకు గాను గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలో రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. తదుపరి రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని, ఈ రోజు ఒక లక్ష రూపాయల రుణ మాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఈ నెలాకరు వరకు ఒకలక్షా యాభై వేయిల వరకు, మరియు ఆగస్టు 15 వరకు రెండు లక్షల రుణమాఫీ జరుగుతుంది అని, ప్రజలు ప్రతిపక్ష పార్టీ లు చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోవొద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలా కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ సాయిని నారాయణ్ రెడ్డి,తహసీల్దార్ కిషన్, ఆర్ ఐ రాజి రెడ్డి,మాజీ జడ్పీటీసీ దారా సింగ్, గాజిపూర్ నారాయణ్ రెడ్డి, నల్ల ఎల్లారెడ్డి,మహిళా అధ్యక్షురాలు శోభా రాణి,పెద్దేముల్ మండల వ్యవసాయ అధికారి నసీర్, ఏ. ఈ. ఓ లు బాలకోటేశ్వర్, వినయ్, స్వాతి, మైనార్టీ సేల్ అధ్యక్షులు రియాజ్, కాంగ్రెస్ మండల పార్టీ అద్యక్షుడు కొండాపూర్ గోపాల్,వర్కింగ్ ప్రసిడెంట్ ప్రవీణ్ కుమార్,నాయకులు మహిపాల్ రెడ్డి, సాయిని శ్రీనివాస్ రెడ్డి, ఉప్పర మల్లేశం,. కోహీర్ రవి శంకర్, డి వై.నర్సిములు,మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు జితేందర్ రెడ్డి,రాధా కృష్ణ రెడ్డి,గాజిపూర్ నసీర్,రాము నాయక్, మైపూస్, డి. వై. చిన్న నర్సిములు, కోళ్ల గోపాల్, గాజిపూర్ లాల్ రెడ్డి,ప్రకాష్ రెడ్డి,జనగాం శివకుమార్, వివిధ గ్రామాల రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం.

# అన్నదాతల కష్టాలు తెలిసిన రైతుబాంధవుడు సి.ఎం రేవంత్‌రెడ్డి

★రుణమాఫీ సంబురాల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 18):అన్నదాతల కష్టాలు తెలిసిన రైతుబాంధవుడు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయని విధంగా ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీకి శ్రీకారం చుట్టి అన్నదాతలను ఆదుకుంటున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిలోల భాగంగా 2లక్షల రూపాయల లోపు పంట రుణాల మాఫీ ప్రక్రియను ప్రారంభించడం పట్ల ఆమనగల్లు పట్టణంలో గురువారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు. స్థానిక రాజీవ్‌గాంధీ చౌక్‌లో శ్రీశైలం- హైద్రాబాద్ జాతీయ రహదారిపై నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై పార్టీ శ్రేణులతో కలిసి సి.ఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట మేరకు ఏకకాలంలో 2లక్షల రూపాయల పంటరుణాలను మాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో వ్యవసాయరంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం శాయశక్తులా కృషిచేస్తుందని వివరించారు. అంతకుముందు కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, కెఎన్‌ఆర్ సేవాదళం , ఎన్ఎయుఐల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మండ్లి రాములు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, కెఎన్‌ఆర్ సేవాదళం అధ్యక్షులు మెకానిక్ బాబా, నాయకులు కృష్ణ నాయక్, వస్పుల శ్రీశైలం, ధనుంజయ, విజయ్, ప్రసాద్, అబ్దుల్ ఖాదర్, అలీమ్, ఫరీద్, నాజర్, మహేష్, సురేష్ వెంకటేష్, కరీం, మైసయ్య, శేఖర్‌గౌడ్, కాలే మల్లయ్య, మహేష్,, సురేష్,,రామకృష్ణ, శ్రీను,కుమార్‌గౌడ్, రహీం, శివ, శీనునాయక్, హరిలాల్, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ నిర్ణయం చరిత్రాత్మకమైనది

**-యూత్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఘణపురం తరుణ్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 18) :కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ అమలును సాధ్యం చేసింది. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ తరుణ్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ అని అన్నారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కృషి చేస్తుందన్నారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల వరకు రుణమాఫీ హామీని కాంగ్రెస్ నెరవేర్చిందని రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వం రుణమాఫీ పేరిట కాలయాపన చేసిందని గుర్తుచేశారు. కానీ ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడని అన్నారు. మొదటి దశలో లక్ష రుణమాఫీ ఉన్న రైతులకు మాఫీ చేస్తూ ఆగస్టు 15లోపు రెండు లక్షల వరకు రైతుల మొత్తం రుణమాఫీని మాఫీ చేసేందుకు సిద్ధమైందన్నారు. ఒకే దప్పాలో రెండు లక్షల రుణమాఫీ నిర్ణయం చరిత్రతమ్మకమైనదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడంతో గ్రామాల్లో రైతులు సంబరాలు చేసుకున్నారు. అలాగే ప్రజలకు ఇచ్చిన హామీలను అతిత్వరలోనే నెరవేరుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయానికి విరాళం

**★శ్రీ అభయ అయ్యప్ప స్వామి సేవా సమితి 25 లక్షలు**



బాలాపూర్ మేజర్ న్యూస్ (జులై 18): శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయానికి శ్రీ అభయ అయ్యప్ప స్వామి సేవా సమితి వారు 25 లక్షలు విరాళంగా ఇస్తామని ముందుగా 5 లక్షలు అందజేశారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠంలోనీ జరిగిన సమావేశంలో పీఠం యొక్క వ్యవస్థాపక అధ్యక్షులు మెళ్లూరి నవీన్ శర్మ ఆధ్వర్యంలో టీచర్స్ కాలనీలో శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయా నిర్మాణం చేపట్టిన సందర్భంగా శ్రీ అభయ అయ్యప్ప స్వామి సేవా సమితి 25 లక్షలు విరాళంగా ప్రకటించడం జరిగింది. ముందుగా మొదటి విడత ఐదు లక్షలు గురువులు నవీన్ శర్మ చేతుల మీదగా చెక్కు అందజేశారు. ప్రతి నెల 5 లక్షలు చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి.యన్.రెడ్డి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, పీఠం సభ్యులు రవీందర్ రెడ్డి, నరసింహారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, ఆదిత్య శర్మ,రామిడి నర్సిరెడ్డి, నరసింహారెడ్డి, సైదులు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి కీ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్రపటాలకి పాలాభిషేకం





బాలాపూర్ మేజర్ న్యూస్ (జులై 18): తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మక చేపట్టిన రైతు రుణమాఫీ హర్షిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కు చిత్రపటాలకి కార్పొరేషన్ మేయర్ తో పాటు పలువురు పాలభిషేకం చేశారు.మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ నాదర్గుల్ బస్టాండ్ వద్ద తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ హర్షిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి చిత్ర పటాలకి పాలాభిషేకం చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండ్లగూడ కాల్స బ్యాంకు చైర్మన్ సింగిరెడ్డి పెంటా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బడంగ్పేట్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, కందాడి శ్రీరామ్ రెడ్డి, బాలింగని జంగయ్య, పందుల వెంకటేష్ గౌడ్, సుభన్ యాదవ్, కొలను తిరుపతి రెడ్డి, జక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, పేతుళ్ళ ఆనంద్ రెడ్డి, గట్టు బాలక్రిష్ణ, శ్రీనివాస్ గౌడ్, అమృత నాయుడు, ఐలమని, రామిడి కృష్ణ రెడ్డి, బంగారు అశోక్, శ్రీధర్, సూర్ణగంటి విజయ్, కుమార్, శ్రీరామ్ రెడ్డి, నరహరి గౌడ్, మురళి, ప్రవీణ్, రియసత్ తదితరులు పాల్గొన్నారు.

# బోర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు శుభాకాంక్షలు..



మణికొండ, మేజర్ న్యూస్ (జులై 18): తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో ఆపరేటివ్ కార్పొరే షన్ చైర్మన్‌గా భాద్యతలు తీసుకున్న బోర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కి మణికొండ మున్సిపల్‌లోని కాంగ్రెస్ సినియర్ నాయకులు కె.రవికాంత్, దయానంద్, మిట్టు, స్వరూప్, రాజు కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం

**★జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : మాజీ సర్పంచ్ కొంగర విష్ణు వర్దన్ రెడ్డి**



మంచాల, మేజర్ న్యూస్ (జులై 18) : ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన మండలంలోని ఆరుట్ల గ్రామానికి చెందిన అనంగళ్ల స్పందనను గురువారం మాజీ సర్పంచ్ కొంగర విష్ణు వర్దన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన అత్యుత్తమ పట్టుదలతో ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడం గ్రామానికి ఎంతో గర్వకారణం అన్నారు. స్పందనను ఆదర్శంగా తీసుకొని గ్రామ విద్యార్థులు మరింత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అనంగళ్ల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల భాషయ్య, మార సురేష్, అంతటి రాజు గౌడ్, ఎన్నుదుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాములుగౌడ్‌ను పరామర్శించిన కాంగ్రెస్ నేత సూధిని శరత్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 18): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దం రాములుగౌడ్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాదపడుతూ హైద్రాబాద్ నవీనా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నేత సూధిని శరత్‌రెడ్డి మాడ్గుల మాజీ ఎంపిటిసి ముదెంటి దేవయ్యగౌడ్, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, కాంగ్రెస్ నాయకులతో కలిసి నవీనా ఆసుపత్రికి చేరుకొని ముద్దం రాములుగౌడ్‌ను పరామర్శించినట్లు తెలిపారు. అదే విధంగా మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మెట్టు వెంకటయ్యగౌడ్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ హైద్రాబాద్ నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలుసుకున్న కాంగ్రెస్ నేత శరత్‌రెడ్డి వెంకటయ్యగౌడ్‌ను పరామర్శించి ఆరోగ్యపరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నట్లు స్థానిక కాంగ్రెస్ నాయకులు వివరించారు.బాధిత కాంగ్రెస్ నాయకులను పరామర్శించినవారిలో శరత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు చారకొండ మల్లేష్ తదితరులు ఉన్నట్లు వారు వివరించారు.

## అనుమతిలేకుండ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత – కేసు నమోదు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 18): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామసమీపంలోని వాగు నుండి బుధవారం రాత్రి 9-45 గంటల సమయంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండ ఇసుకను తరలిస్తున్న టిఎస్05ఇడబ్లు 2215 నంబర్ గల ట్రాక్టర్‌ను పట్టివేసి కేసు నమోదు చేసినట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. నాగరాజుగౌడ్ తెలిపారు. ఈ మేరకు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు ట్రాక్టర్‌డ్రైవర్ మాదాసు అనిల్‌ను అనుమతి పత్రాల గురించి అడిగితే ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో పాటు ఇర్విన్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని బాతుక కొండల్ చెప్పడం వల్లనే తాను ఇసుకను తరలిస్తున్నట్లు డ్రైవర్ మాదాసు అనిల్ తెలుపడంతో ఇట్టి ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్ యజమాని, డ్రైవర్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చే స్తున్నట్లు సి.ఐ నాగరాజుగౌడ్ వివరించారు.

# రుణమాఫీ పై తాండూరులో సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

- సీఎం చిత్రానికి పాలాభిషేకం చేసిన నేతలు
- బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూరులో సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

తాండూరు మేజర్ న్యూస్ (జూలై 18)ః తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ చేయడంతో తాండూరు లో గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు తాండూరు పట్టణ సమీపంలోని హైదరాబాద్ రోడ్ మార్గంలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి తాండూరు టౌన్ లో నీ అంబేడ్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కుడా పాల్గొన్నారు అంబేడ్కర్ విగ్రహం దగ్గర సంబరాలు చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల మేరకు రుణ మాఫీ చేసి తాన మాట నిలబెట్టుకున్నారని ఆయన అన్నారు. పాస్ బుక్ కలిగిన ప్రతి రైతుకు రుణ మాఫీ వర్తిస్తుంది అని అన్నారు బి అర్ ఎస్ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నరని ఆయన చెప్పారు. రుణ మాఫీ కీ రేషన్ కార్డు తొ సంబంధం లేదు అని అన్నారు. తాను కూడా ఎన్నికల ముందు రుణ మాఫీ అవుతుంది లేనిచో రాజీనామా చేస్తారని అన్నాను అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. రుణ మాఫీ తొ లక్షలాది మంది కి మేలు జరుగుతుంది అని అన్నారు రుణ మాఫీ కాదు అని హరీష్ రావు, కె టి ర్, అన్నారు అని ఇప్పుడు వారు ఏమి సమాధానం చెబుతారు అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఆర్య వైశ్య రాష్ట కార్పొరేషన్ ఛైర్మన్ కాల్వ సుజాత మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను ఇచ్చిన హామీ మేరకు రుణ మాఫీ చేశారు అని ఆమె అన్నారు గత ప్రభుత్వం రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు అని ఆమె మండి పడ్డారు. ఈ కార్య క్రమం లో మున్సిపల్ ఛైర్మన్ స్వప్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు డాక్టర్ సంపత్ కుమార్, మురళీ కృష్ణ గౌడ్, దరసింగ్, పురుషోత్తం రావు, అబిబ్ లాల, ప్రభాకర్ గౌడ్, బాల్ రెడ్డి, ఉత్తమ చంద్, కౌన్సిలర్స్ విజయ దేవి, నీరజ బాల్ రెడ్డి, తో పాటు పలువురు నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బైక్ ర్యాలీ చేపట్టిన దృశ్యం

# నక్ష రోడ్డును పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి



బీరోలు గ్రామస్తులతో మాట్లాడుతున్న అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి.

కోటపల్లి, మేజర్ న్యూస్ (జూలై 18)ః కోటపల్లి మండల పరిధిలోని బీరోలు గ్రామం కు సంబంధించిన నక్ష రోడ్డును గురువారం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి పరిశీలించారు. ఇందుకు సంబంధించి గత సోమవారం ప్రజావాణిలో గ్రామానికి చెందిన పలువురు గ్రామ పంట పొలాలకు వెళ్లే నక్ష రోడ్డు కబ్జాకు గురవుతుందని, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో ఆమె గ్రామానికి వచ్చే ఎల్లమ్మ గుట్ట వరకు గల నక్ష రోడ్డును పరిశీలించేందుకు సదరు రైతులతో కలిసి కాలినడకన రెండు కిలోమీటర్ల మేరకు నడుచుకుంటూ వెళ్లి పరిశీలించారు. ఆమె వెంట మండల తాసిల్దార్ ఆశాజ్యోతి,మండల సర్వేయర్ రమేష్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఎస్పీ నారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన హోంగార్డ్స్ అధికారులు



ఎస్పీ నారాయణ రెడ్డితో హోంగార్డ్స్ అధికారులు

వికారాబాద్,మేజర్‌న్యూస్(జూలై18)ఃవికారాబాద్ జిల్లా ఎస్పీగా ఇటీవల భాధ్యతలు చేపట్టిన కె.నారాయణ రెడ్డిని గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని ఆయన చాంబర్‌లో జిల్లా హోంగార్డ్స్ అధికారులు మార్యదపూర్వకంగా కలిసి వారి తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా హోంగార్డ్ అధికారుల సంఘం అధ్యక్షులు సుధాకర్,తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ ఆర్గనైజ్ సెక్రటరీ ముహమ్మద్ చాంద్ పాషా,హోంగార్డ్స్ అధికారులు ఆనంద్, విశ్వనాథం, నర్సింలు,దశరథ్, రాములు, యాదయ్య కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ... హర్షం వ్యక్తం చేసిన రైతులు...

- యాలాలలో రుణమాఫీపై సంబరాలు
- సీఎం రేవంత్ రెడ్డి చిత్రానికి పాలాభిషేకం
- రైతులను రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం
- రైతు రుణమాఫీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బి. మనోహర్‌రెడ్డి

యాలాల మేజర్ న్యూస్ (జూలై 18)ః మండల కేంద్రంలో బైకు ర్యాలీలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రైతు రుణ మాఫీ అమలుపై కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం యాలాలలో రూ.1లక్ష రుణమాఫీ అమలుపై సంబరాలు జరుపుకున్నారు.మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు,బైకు ర్యాలీలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రైతు వేదిక దగ్గర సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, పాలాభిషేకం చేశారు.రైతు రుణమాఫీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రెండు లక్షల రుణమాఫీ పక్రియలో భాగంగా మొదటి విడతగా రూ లక్ష వరకు



రుణమాఫీ చేస్తున్న సందర్భంగా రైతుల తరపున సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు,కాంగ్రెస్ ప్రభుత్వానికి,సీఎం రేవంత్ రెడ్డికి నినాదాలు చేశారు.అనంతరం ఈ సందర్భంగా...

ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రుణమాఫీలో విఫలమయ్యిందన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చిందని రైతురుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని అన్న హరీష్ రావు దానికి కట్టుబడి రాజీనామాకు సిద్ధం కావాలని విమర్శించారుతెలంగాణ రాష్ట్రంలో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా రైతులకు రుణమాఫీ అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతులకు రుణవిముక్తి లభిస్తుందన్నారు. హర్షం వ్యక్తం చేశారు, తాండూరు నియోజకవర్గంలో అర్హులైన రైతులందరికి రుణమాఫీ అమలు చేసే బాధ్యత తీసుకుంటామన్నారుప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, యాలాల సహకార సంఘం ఛైర్మన్ సురేందర్ రెడ్డి,కోఆప్షన్ సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా, సీనియర్ నాయకులు కర్ణం పూరషోత్తం రావు మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, తాండూరు మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ నర్సిరెడ్డి, హన్మంత్ ముదిరాజ్, అనిల్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప,పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# ఏకకాలంలో రుణమాఫీ దేశంలోనే ఆధర్శం

## – మాజీ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి



వీడియో కాన్ఫరేన్స్‌లో మాజీ జిల్లా పరిసత్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, ఆర్‌డిఓ, అధికారులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 18) : ఏకకాలంలో రైతులకు రెండు లక్షలు రుణమాఫీ చేసి తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ఆధర్శంగా నిలిచిందని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ప్రతాప్ సింగారంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు రుణమాఫీపై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరేన్స్‌ను ఆర్‌డిఓ కె.వెంకట ఉపేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా శరత్ చంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం మేరకు 7నెలల కాలవ్యవదిలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం దేశ చరిత్రలోనే మరువలేని రోజు అని గుర్తు చేశారు. ఘట్‌కేసర్ మండలంలో దాదాపు 1200 మంది రైతులకు లబ్దిచేకూరనుందని తెలిపారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో సహకారం సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, వైస్ చైర్మన్ ఆనంతరెడ్డి, తహశిల్దార్ డిఎస్ రజిని, ఎంపిడిఓ గీతారెడ్డి, ఏఓ బాసిత్, మాజీ వైస్ ఎంపీపీ కర్రె జంగమ్మ, సహకార సంఘం డైరెక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కవిత యాదవ్, ఏఈఓ జగదీష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె రాజేష్, ఇతర నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# హస్నాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



హస్నాబాద్‌లో రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 18): రైతు రుణ మాఫీ సంబరాల్లో భాగంగా కొడంగల్ మండలంలోని హస్నాబాద్ గ్రామంలోని గాంధీ చౌరస్తాలో మాజీ సర్పంచ్ బి.పకీరప్ప ఆధ్వర్యంలో గురువారం రాత్రి సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకకాలంలో రూ.2లక్షల రైతు రుణమాఫీ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, నాయకులు సిద్దులింగప్ప, మధుసూదన్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ముఖ్తార్, నర్సన్‌గౌడ్, అంజి, భీమ్‌రెడ్డి, జావీద్, భీమేశ్, ఆనంద్, వెంకటేశ్‌గౌడ్, మహేశ్‌గౌడ్, మొగులప్ప, శ్రీను, చెన్నప్ప, సైదప్ప, అనంతప్ప, వెంకటప్ప, నాగేందర్, చంద్రప్ప, నర్సిములు, చంటి తదితరులు పాల్గొన్నారు.

# రుణ మాఫీ రైతులకు పండుగ లాంటిది

● కలెక్టర్ ప్రతీక్ జైన్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జులై 118)ః రైతు రుణమాఫీ-2024 నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి రైతులతో నిర్వహించిన వీడియో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఉండే రైతులందరికీ రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ ఉంటుందన్నారు. తేది.12-12- 2019 తేదీన లేదా ఆ తరువాత మంజూరైన లేక రెన్యువల్ అయిన రుణాలకు మరియు తేది. 09-12-2023 నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రైతులకు రుణం భారం కాకూదని, ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఇచ్చే అధిక ప్రాధాన్యతే రుణ మాఫీ కార్యక్రమమని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. ఇతర రుణాలకు రుణమాఫీ వర్తించదని, అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ వర్తింపచేయాలని సూచించారు.రైతు రుణమాఫీ అనేది రైతులకు పండగ లాంటిదని ,రైతులకు రుణ భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం గొప్పనిర్ణయం తీసుకుందని అన్నారు. మొదటి విడతలో ఒక లక్ష రూపాయలు రుణమాఫీ రైతు ఖాతాలో జమ అవుతుందని అన్నారు. మీ రుణం జీరో అవుతుందనీ అన్నారు. రైతులు రుణమాఫీ కాలేదని అధైర్య పడవద్దు అని రెండో విడత, మూడో విడత లో రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అండగా ఉండి సలహాలు అందించి రుణమాఫీ పథకంలో అర్హత కలిగిన ప్రతి రైతు లబ్ది పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాలు కురుస్తున్నందున వ్యవసాయం చేసే రైతులు రుణాల కోసం రెన్యువల్ చేసుకోవాలన్నారు. రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి జిల్లా వ్యవసాయ, మండల వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ఈ సందర్భంగా రైతులతో ఎంత పొలం ఉంది, బ్యాంక్ లో ఎంత అప్పు ఉందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, మండల అధ్యక్షులు శంకర్‌యాదవ్, వ్యవసాయ అధికారి గోపాల్, తహసిల్దార్ ఆర్ మనోహర్ చక్రవర్తి, ఇన్చార్జ్ ఎంపీడీవో యాదగిరి, ఏవో జయశంకర్, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో వీధి కుక్కల స్వైర విహారం పట్టించుకోని అధికారులు



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 18) : శంషాబాద్ మున్సిపాలిటీ, మండల వ్యాప్తంగా వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నారు. మనుషులు చిన్న పిల్లు బయటికి వస్తే కుక్కలు వెంటపడుతున్నాయని ప్రజలు అంటున్నారు. ఈ వర్షా కాలంలో కుక్కల ద్వారా రాబిస్ వ్యాధి సోకే అవకాశం చాలా వున్నది కుక్కలను నియంత్రించే చర్యలు మున్సిపల్ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని స్థానిక ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా శంషాబాద్‌లో వీధికుక్కల నియంత్రం చర్యలు చేపట్టాలని ప్రజలు అంటున్నారు.

# సబితాఇంద్రారెడ్డిని విమర్శించే స్థాయి కాదు జెల్లల లక్ష్మయ్య యాదవ్


సమావేశంలో మాట్లాడుతూన్న జెల్లల లక్ష్మయ్య యాదవ్

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై 18): మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిని విమర్శించే స్థాయి తుక్కుగూడ ఛైర్మన్ మధుమోహన్ లేదని బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు జెల్లల లక్ష్మయ్యయాదవ్ అన్నారు. గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీ ఇమాంగూడలో విలేకర్ల సమావేశంలో లక్ష్మయ్య యాదవ్ మాట్లాడుతూ... ఖిల్లా మైసమ్మ ఆలయ ప్రాంగణంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మె ల్యే సబితాఇంద్రారెడ్డికి ప్రోటోకాల్ విషయంలో మహేశ్వరం నియోజకవర్గానికి జరిగిన అవమానాని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గతంలో రావిరాలలో కుల సంఘాల అత్మీయ సమ్మేళనంలో బిఆర్ఎస్ పార్టీ తరుపున చేపట్టిన కార్యక్రమంలో ఛైర్మన్ కావడం జరిగింది, బిఆర్ఎస్ నాయకులు ఇది బిఆర్ఎస్ పార్టీ మీటింగ్ అని చెప్పిన ఛైర్మన్ కావాలని గొడవ చేసి ముందుగా మా పార్టీ కర్యకర్తలపై కేసు నమోదు చేయించారని అది మరిచి పోయి ఇప్పుడు మా పార్టీ ,నాయకులపై అస్య ప్రచారం చేస్తున్నరని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని చిల్లర రాజకీయలు మానుకోవాలని హితవు పలికారు. సబితాఇంద్రారెడ్డి ఐదు సార్లు ఎమ్మెల్యేగా,మూడు సార్లు మంత్రిగా పని చేశారని, ప్రోటోకాల్ గురించి మీరు మాట్లాడితే దయ్యాలు వేదలు చదివినట్లు ఉందని అన్నారు. మరో సారి సబితాఇంద్రారెడ్డి పై అనుచిత వ్యాఖ్యాలు చేస్తే సహించేదిలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు బూచ్చిరెడ్డి, పెంటామాల్ల సురేష్, యూత్ అధ్యక్షులు సామేల్ రాజ్, రమేష్, బి వెంకట్ రాజిరెడ్డి ,బి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ మేయర్‌పై అవిశ్వాస అస్త్రం

● డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అవిశ్వాస తీర్మానం నోటీస్
● అస్తగతం కానున్న పీర్జాదిగూడ కార్పొరేషన్..?


మేడ్చల్ కలెక్టర్‌కి అవిశ్వాస నోటీస్ అందజేస్తున్న డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 18)ః పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి పై కాంగ్రెస్ అవిశ్వాస అస్త్రాన్ని ప్రయోగించింది. డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ సారథ్యంలో కార్పొరేటర్ల సంతకాలతో కూడిన అవిశ్వాస తీర్మానం నోటీసును గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ శరత్ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు తుంగతుర్తి రవి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, నాయకులు ఉన్నారు.కాంగ్రెస్ పక్షాన సరిపోను కార్పొరేటర్ల బలగం ఉండడంతో గత కొన్ని నెలల క్రితం మేయర్ వెంకట్ రెడ్డి తనపై తానే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టుకుని జిల్లా కలెక్టర్ కి నోటీసు అందజేసిన విషయం విధితమే,దీంతో బలనిరూపణకు ఈ నెల 5న కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేయాగ,కొందరు కార్పొరేటర్లు తమ సంతకాలు కావని కోర్టుకు వెళ్లడం, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం పలు కారణాలు చూపుతూ జిల్లా కలెక్టర్ సమావేశం సమాయానికి కొద్ది సమయం ముందు వాయిదా వేశారు. దీంతో అవిశ్వాస తీర్మానంపై సమావేశం పెండింగ్లో పడిపోయింది. కొద్ది రోజుల్లోనే బలగం పెంచుకున్న కాంగ్రెస్ పార్టీ తాజాగా అవిశ్వాస అంశాన్ని తెరపైకి తెచ్చింది. ఎన్నో మలుపులతో గత కొన్ని నెలలుగా అవిశ్వాసం అంశం ఎటూ తేలక నానుతోంది. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్లో మొత్తం 26 మంది కార్పొరేటర్లు ఉండగా కాంగ్రెస్ పార్టీ 21 మందిని కూడగట్టడంతో ఈసారి మేయర్ వెంకట్ రెడ్డి పదవికి ముప్పు వాటిల్లే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలుస్తోంది.మొన్నటికి మొన్న బోడుప్పల్ కార్పొరేషన్ ను కాంగ్రెస్ కైవసం చేసుకోగా ఆదిలోనే పీర్జాదిగూడ కార్పొరేషన్ సైతం హస్తగతమయ్యే గడియలు ఆసన్నమౌతున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## సూర్య ఎఫెక్ట్

- కార్యాలయ భవన స్థలాన్ని పరిశీలించిన మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్
- స్థలంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయించిన మేయర్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 18) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు కదిలారు. కార్పోరేషన్ నూతన కార్యాలయ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పూర్తి వినియోగించుకోలేక పోయారు అనే సూర్య దినపత్రికలో వచ్చిన శీర్షికకు అధికారులు స్పందించారు. అందులో భాగంగా మేయర్ మద్దెల లతాప్రేమ్‌గౌడ్ నూతన కార్పోరేషన్ కార్యాలయాన్ని సందర్శించి నూతన కార్యాలయానికి కేటాయించిన స్థలంలో కార్యాలయం నిర్మించిన తర్వాత మిగిలిన స్థలంలో ఫెన్సింగ్ వేశారు. దీంతో స్థానికులు మేయర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాన్ని కాపాడారని అన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. సూర్య దినపత్రికలో వచ్చిన కథనం పట్ల సానుకూలంగా స్పందించారు. పత్రిక సమాజంలో జరుగుతున్న సమస్యలను ఎత్తి చూపడ ంలో ముందుంటుందని వ్యాఖ్యానించారు.

# బొంరాస్‌పేట్‌లో పశువైద్యశాలకు తాళం

● సీఎం ఇలాకాలో అధికారుల నిర్లక్ష్యంతో అందని పశువైద్య సేవలు..! ● మధ్యాహ్నం 1 గంటలకే మూత, పట్టించుకోని అధికారులు


బొంరాస్‌పేట్‌లో మూతపడిన పశువైద్య శాల ముందు నిరీక్షిస్తున్న లక్ష్మణ్‌నాయక్

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జూలై 18): సీఎం రేవంత్‌రెడ్డి ఇలాకాలో అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని పశువైద్య శాలలో వైద్యులు, సిబ్బంది తమ ఇష్టానుసారంగా విధులకు హాజరవుతుండటంతో పశువులకు సరైన వైద్య సేవలు అందడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. పశువులు, మేకలు, గేదెలు అనారోగ్యం బారిన పడితే ఎక్కడికి తీసుకెళ్లాలో తెలియని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. పశువైద్య శాల ఎప్పుడు తెరిచి ఉంటుందో, ఎప్పుడు మూతపడుతుందో తెలియని పరిస్థితి ఉండటంతో అవస్థలు తప్పడం లేదంటున్నారు. గురువారం బొంరాస్‌పేట్ మండల పరిధిలోని బోడబండతాం డాకు చెందిన లక్ష్మణ్‌నాయక్ మేకపిల్ల అనారోగ్యానికి గురి కావడంతో మధ్యాహ్నం 1 గంటలకు మండల కేంద్రానికి వచ్చాడు. అప్పటికేపశువైద్యశాలకు తాళం ఉండటంతో వైద్యుల రాక కోసం నిరీక్షించి ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేదు. దీంతో చేసేది ఏమి లేక తిరిగి ఇంటికి వెళ్లిపోయాడు. ఇటీవలే మరి కొంత మంది రైతులు తమ పశువులను వైద్యం కోసం తీసుకువస్తే వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో తిరిగి వెళ్లిపోయారు. ఈ విషయంపై పశువైద్యశాఖ వికారాబాద్ జిల్లా జాయింట్ డైరెక్టర్ సదానందంను వివరణ కోరగా ఆసుపత్రిలో వైద్యులు సమయ పాలన పాటించాల్సి ఉంటుందని, వైద్యులు అందుబాటులో లేని సమయంలో సిబ్బంది కాంపౌండర్, అటెండర్ అందుబాటులో ఉంటూ పశువులకు సేవలు అందించాల్సి ఉంటుందన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులు, సిబ్బందిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# గీతా పారాయణం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి

## ● గీతా వాహిని అధ్యక్షురాలు, కౌన్సిలర్ టి.శ్రీదేవి సదానంద రెడ్డి



మాట్లాడుతున్న గీతా వాహిని అధ్యక్షురాలు టి.శ్రీదేవి సదానందరెడ్డి.

వికారాబాద్,మేజర్‌న్యూస్(జూలై18):గీతా పారాయణంను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని గీతా వాహిని అధ్యక్షురాలు,కౌన్సిలర్ టి.శ్రీదేవి సదానంద రెడ్డి తెలిపారు.గీతా వాహిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అశాడ మాస భగవద్గీత పారాయణంలో భాగంగా గురువారం చివరి రోజు సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని వైభవలక్ష్మి దేవాలయంలో పారాయణం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గీతా పారాయణం ప్రతీ ఒక్కరూ అలవర్చుకోవాలని,. సమాజంలో భగవద్గీత పారాయణం చేయడం వళ్ళ ఆధ్యాత్మికత ధార్మికత పెంచేందుకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని తెలిపారు.సమాజంలో జరుగుతున్న అన్యాయాలన్నింటికి రూపు మాపేందుకు భగవద్గీత మాత్రమే సమాధానంగా నిలుస్తుందని ఆమె అన్నారు.ఆలయ నిర్వాహకురాల స్వరూప రమేష్ మాట్లాడుతూ... భగవద్గీత పారాయణం చేయడం కూడా పూర్వజన్మ సుకృతంగా అభివర్ణించారు.మన సంప్రదాయాలను ప్రతిబింబించేలా చేయడంలో భగవద్గీత యొక్క ప్రత్యేకత చాలా ఉందని అన్నారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సదానంద రెడ్డి మాట్లాడుతూ....ప్రస్తుతం హిందూ సమాజం జాగృతం కావాలని అనేక ఎడారి మాతలు ఇవాళ్ళ హిందూ సమాజంపై అనుమానం కలిగించేలా ఎన్నో ఆరోపణలు చేస్తూ మా దేవుడే గొప్ప అనే విష ప్రచారంతో గందరగోళం సృష్టించేలా చేస్తున్నారని అన్నారు.ఈ రోజు అమెరికా నాసా వంటి సంస్థలు కూడా రామా సేతు నిర్మాణం నిజమేనని నిర్ధారించిన కొంత మంది సెక్యులర్ వాదులు మూఢ నమ్మకాలు నమ్మం సైన్స్ నీ మాత్రమే నమ్ముతామని చెప్పి ఇప్పుడు నాసా చెప్పిన విషయాన్ని కూడా అంగీకరించ పోవడంతో వారు హిందూ మతంపై ఎంత విషం చిమ్ముతున్నారో తెలిపేందుకు నిదర్శనమని అన్నారు.అదే విధంగా దైవ చింతన వలన మనకు కావాల్సిన ప్రశాంతత మరియు మనసికొల్లాసం కూడా ఏర్పడుతుందని, హిందూమతంలో మాత్రమే సమాజ శ్రేయస్సు కోసం పరితపిస్తారని. కేవలం హిందువులు మాత్రమే సర్వేజనా సుఖినోభవంతు అని కోరుకుంటారని అన్నారు.నాస్తిక వాదంతో హిందూ మతంపై విషం చిమ్ముతున్న వారి పట్ల కూడా హిందువులు మరి ముఖ్యంగా మహిళలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు విక్రమ్,గీతా వాహిని ఉపాధ్యక్షురాలు మోనిగారి లావణ్య, ప్రధాన కార్యదర్శి జయశ్రీ, వరలక్ష్మి, ఝాన్సీరాణి , మాధురి, లక్ష్మి, విజయ, సంజీవరాణి, సరళ, సునీత, జ్యోత్స్న, నాగరాణి, అనురాధ, కరుణ, శిరీష, సరిత, రంజిత, సంతోష,గీతా వాహిని బృందం మరియు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



గీతా పారాయణం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మహిళ భక్తులు.

# రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

## ● మాది రైతు ప్రభుత్వం ● కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ పామెన భీం భరత్ ● నవాబుపేటలో రుణామాఫీ సంబరాల్లో పాల్గొన్న భీం భరత్



సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న నాయకులు,కార్యకర్తలు.

నవాబుపేట్, మేజర్ న్యూస్ (జులై 18):అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం 2లక్షల రుణామాఫీ చేస్తున్నామని,మాది రైతు ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ పామెన భీం భరత్ తెలిపారు.గురువారం నవాబుపేట్ మండల కేంద్రంలో, మైతాబ్‌ఖాన్‌గూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గర రైతుల రుణమాఫీ కావడంతో రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు సీఎం రేవంత్ రెడ్డి ఫోటోకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ కావడంతో రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని అన్నారు. అదేవిధంగా రైతులు సంబరాలు చేసుకోవాలని అన్నారు. ప్రజల సమస్యలు ఉంటే నేరుగా తన దగ్గరికి తీసుకు వస్తే సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని అన్నారు.రాబోయే స్థానిక ఎలక్షన్‌లలో మన పార్టీ నాయకులను,కార్యకర్తలు ఎన్నికలలో నిలబడితే అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.ఏ సమస్యలు వచ్చినా మీ వెంబడి మేముంటానని ఎవరు అధైర్య పడద్దని సమస్యలొచ్చినా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కారిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య ,నాయకులు మదుసూదన్ రెడ్డి ,లింగంపల్లి రంగారెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,కొండల్ యాదవ్ ,బందయ్య గౌడ్ ,సామ వెంకట్ రెడ్డి ,సాయి ,శివప్రసాద్ ,ఘనపురం ప్రసాద్ ,తలారి యాదయ్య ,సంగారెడ్డి ,ప్రభాకర్ రెడ్డి,పర్మయ్య, కర్ణం రఘు ,శేఖర్,మల్కయ్య,రామకృష్ణ ,తిరుపతి రెడ్డి ,బందయ్య గౌడ్ ,కుమార్ యాదవ్ , కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది

## కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 18): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించిన రూ.2లక్షల రైతు రుణమాఫీని అమలు చేసి మాట నిలబెట్టుకుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.క్రిష్ణంరాజు తదితరులు అన్నారు. రుణమాఫీ సంబరాల్లో భాగంగా గురువారం కొడంగల్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతుల పాలిట పెన్నిధి అని, ఏకకాలంలో రైతుల ఖాతాల్లో రుణమాఫీకి సంబంధించిన డబ్బులను జమ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, కాంగ్రెస్ మండల ప్రచార కార్యదర్శి సోమశేఖర్, పట్టణ అధ్యక్షుడు నయీమ్, వర్కింగ్ ప్రసిడెంట్ దాము, మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, మాజీ సర్పంచ్‌లు బాల్‌రెడ్డి, సయ్యద్ అంజద్, టి.సాయిలు,



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి
క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నాయకులు తార్యానాయక్, ఎస్ఎం.గౌసన్, ఆసిఫ్‌ఖాన్, షాకీర్, రామ్‌రెడ్డి, బస్వరాజ్, రాజునాయక్, భీమ్‌రెడ్డి, రాములు, అశ్వాఖ్, జీ.రాము, క్రిష్ణంరాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## రొంపల్లిలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



బంట్వారం, మేజర్‌న్యూస్ (జులై 18): మండల పరిధిలోని రొంపల్లి గ్రామంలో రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రాధాకృష్ణ గౌడ్, కోట సంగమేశ్వర్ ఆధ్వర్యంలోమండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తలారి వెంకటయ్య, మాజీ ఎంపిటిసి ఆర్, జి.శ్రీనివాస్ మోముల బలరాం, ఎండి యూసుబ, కురువ బకప్ప, ఎం. పాండురంగ రెడ్డి, బ్యాగరి గోపాలు, కె మల్లప్ప, మంగరాజు, ద్యానగారి ప్రభాకర్‌రెడ్డి, చాకలి రాజు, మంగ్రాస పల్లి పెంటప్ప తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ మేయర్ పై అవిశ్వాసం

## ● కలెక్టర్ కు నోటీసు అందజేసిన కార్పోరేటర్ల బృందం ● పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్ర రెడ్డిలు



కలెక్టర్‌కు అవిశ్వాస పత్రాన్ని అందజేస్తున్న కార్పోరేటర్లు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( జులై 18):
మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌పై కార్పొరేటర్లు అవిశ్వాస నోటీస్ ఇచ్చారు. గురువారం ఫిర్జాధిగూడ మునిసిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, డిప్యూటీ మేయర్ శివ కూమర్ గౌడ్‌ల ఆధ్వర్యంలో 19 మంది కార్పొరేటర్ల బృందం మేయర్ పై జిల్లా కలెక్టర్ గౌతం ను కలిసి అవిశ్వాస తీర్మాన నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్ర రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి లతో పాటు 19 మంది కార్పొరేటర్లు పాల్గొన్నారు.



మేయర్‌పై అవిశ్వాసం పెట్టిన నాయకులు

## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి

# కాంగ్రెస్‌తోనే సాధ్యం

## కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి



రుద్రారంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి
క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 18 ): బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి అన్నారు. రుణమాఫీ సంబరాల్లో భాగంగా గురువారం రుద్రారం గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఏకకాలంలో రూ.2లక్షలు రైతు రుణమాఫీతో రైతుల ఖాతాల్లో జమ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాల అమలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య గౌడ్, గోపాల్‌రెడ్డి, సాయిలు, అంబయ్య గౌడ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం
19 జూలై 2024

# వినాయక హిల్స్ కాలనీలో పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించిన మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్ (జులై 18): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వినాయక హిల్స్ కాలనీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించిన మేయర్ పారిజాత రెడ్డి. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వినాయక హిల్స్ కాలనీలలో గురువారం కార్పొరేషన్ మేయర్ తో పాటు పలువురు నాయకులు పర్యటించారు. వారి వెంట పలు కాలనీల అధ్యక్షులు కాలనీవాసులు పాల్గొని వారితో చర్చించిన ప్రజాప్రతినిధులు ప్రతి కాలనీలో ఉన్న డ్రైనేజ్ సమస్య వాటర్ రోడ్ల గురించి చర్చించి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీ లను నెరవేర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేశారు. కాలనీలో ఎవరికైనా రేషన్ కార్డు ఉచిత కరెంటు వృద్ధాప్యం పింఛన్ లేనివారు ఉంటే వారిని గుర్తించి సంబంధించిన పత్రాలను తీసుకొని వీటి అన్నిటిని నెరవేర్చడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ముందుకు రావాలని కోరారు. బడంగ్పేట్ కార్పొరేషన్ లో ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న నెరవేర్చడానికి నా శాయశక్తుల మీ అందరి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐదో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏ.ప్రతాప్ రెడ్డి, ఏనుగు తిరుమలరెడ్డి, సురేందర్ రెడ్డి, మల్లేష్ యాదవ్, వినోద్ నాయక్ రామ్ రెడ్డి, వెంకటేష్ గౌడ్ మధుసూదన్ రెడ్డి, నరసింహ గౌడ్, యూసిఫ్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# హాన్ని ఆర్తో మెడికల్ కేర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సామిడి గోపాల్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ (జులై 18): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నంది హిల్స్ లో హాన్ని ఆర్తో మెడికల్ కేర్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డితోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. హాస్పిటల్ యజమాన్యం విచ్చేసిన అతిధులకు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.సామిడి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో నిరుపేద పేద మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఆర్తో మెడికల్ కేర్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం ఆనందకరంగా ఉందని యజమానియానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెంట్ కార్పెంటర్ ధరావత్ స్వామి నాయక్, నక్కల బాలకృష్ణ గౌడ్, హాస్పిటల్ యజమాన్యం జనార్ధన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రఘునందన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి జిల్లా నరేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు పల్లె జంగయ్య గౌడ్, పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ దేశానికే తెలంగాణ రోల్ మోడల్

★ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వింజమూరి రాంరెడ్డి ★ పిఏసిస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి ★ మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

మంచాల, మేజర్ న్యూస్ (జులై 18): కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసి దేశానికే తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వింజమూరి రాంరెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ వెదిరే హన్మంత్ రెడ్డి అన్నారు. రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసిన సందర్భంగా గురువారం మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ కార్యక్రమాన్ని అమలు చేసిందన్నారు. ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ 7 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. కష్టకాలంలో ఉండి కూడ సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ చేయడానికి పైసా పైసా కూడబెడుతూ దుబారా ఖర్చులు తగ్గిస్తూ రైతులకు రుణమాఫీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులుపాల్గొన్నారు.



# రుణమాఫీపై రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 18):ఆమనగల్లు పట్టణంలోని రైతు వేదికలో గురువారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఏకకాలంలో 2లక్షల రుణమాఫీపై ముఖ్యమంత్రి సందేశాన్నిచ్చి రైతులతో మాట్లాడారు.వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ శాఖల అధికారులు, బ్యాంకుల మేనేజర్లు, రైతులు, ఏఇఓలు పాల్గొన్నారు.

# వీధి శునకాలను నియంత్రించాలని వినతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 18) ః వీధి శునకాల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని బీజేపీ చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం చేవెళ్ల ఎంపీడీవో హిమాబిందును కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఎక్కడ చూసిన శునకాలు గుంపులుగా సంచరిస్తుండటంతో ఇళ్ల నుంచి బయటకు రావడానికి చిన్నపిల్లలు, మహిళలు భయ పడుతున్నారన్నారు. శునకాల సంతతిని నియంత్రించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, ఎస్సీమోర్చా అధ్యక్షుడు ఆశోక్, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, నితీష్,చాకలి శ్రీనివాస్, భాస్కర్, జయసింహ, రవి పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు, రైతులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 18): కాంగ్రెస్ పార్టీ రైతుల కోసం పని చేస్తుందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పెద్దపులి కిషన్ అన్నారు. రైతు రుణమాఫీకి సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన సందేశాన్ని గండిపేట్ మండల నాయకులతో కలిసి విన్నారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రైతులు, పేదలు, శ్రామికులు, అన్ని వర్గాల ప్రజల కోసం పని చేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాల మోసపూరిత మాటలను ఎవరూ నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్‌చైర్మెన్ తోలుకట్టె కృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్లు, స్థానిక నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ నాగపూర్ణ, శ్రీనివాస్, బీజేఎంసీ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, ఖానాపూర్ కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు మన్నె గంగయ్య, ఆర్.నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి మున్సిపాలిటీలో మొక్కలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 18) : మన పర్యావరణాన్ని కాపాడుకునేందుకు మనమే స్వచ్ఛందంగా బాధ్యత తీసుకోవాలని నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. గురువారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు రాజీవ్‌గృహకల్ప కాలనీలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా స్థానికులకు జామ, మల్లె, నిమ్మ, దానిమ్మ, ఉసిరి మొక్కలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. అందరూ ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొనాలని తెలిపారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని మొక్కలు నాటేందుకు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ గోపాల విజయబాబు, కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు జీ.శివారెడ్డి, సంప్రీత్, వార్డు అధికారి మహిపాల్, సానిటేషన్ సూపర్‌వైజర్, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసు చేధించిన ఎస్ఐ కృష్ణయ్యకు రివార్డు

## శంషాబాద్ డిసిపి రాకేష్ అభినందనల వెల్లువ



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూలై 18) : మహిళ హత్యపై పోలీస్ శాఖ ఆదేశాలను చాలెంజింగ్‌గా తీసుకుని 36 గంటల్లో చేధించెందుకు కృషి చేసిన కొందుర్గు ఎస్ఐ జె కృష్ణయ్యను శంషాబాద్ డిసిపి రాకేష్ అభినందించడంతో పాటు రివార్డును అందించారు. హత్యకు సంబందించిన పూర్తి వివరాలను షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఎసిపి వివరించగా కేసు పురోగతి కోసం కృషి చేసిన సిబ్బందిని ఆయన అభినందించారు. కేసుకు సంబందించిన పూర్వపరాలు క్షుణ్ణంగా పరిశీలించి నిందితులను చాకచక్యంగా అదుపులోకి తీసుకోవడంలో పోలీస్ సిబ్బంది సఫలమయినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా కొందుర్గు ఎస్ఐ కృష్ణయ్యను పోలీస్‌శాఖ తరపున ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మండల వాసులు ఎస్ఐ కృష్ణయ్య అభినందనలు తెలిపారు.

# ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 18) ఃవిద్యార్థుల ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలు విడుదల చేయాలని కోరుతూ గురువారం చేవెళ్ల ఆర్డీవో కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే రూ. 730కోట్లు బకాయిలు రావాల్సి ఉందన్నారు. ఉపకార వేతనాలు అందక పేద విద్యార్థుల చదువులు అర్థాంతరంగా నిలిచిపోయే ప్రమాదం ఏర్పడిందని వాపోయారు. ప్రభుత్వం స్పందించి బకాయిలు విడుదల చేయాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థి నాయకులు సమీర్, చందు, నిఖిల్, అదిత్య, సందీప్, మణి, నవీన్, చరణ్ పాల్గొన్నారు.

# రైతులను రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

● వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల ఖాతాల్లోకి రుణమాఫీ డబ్బులు పంపిణీ ● కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి

కుల్కచర్ల,మేజర్ న్యూస్(జూలై18): రైతులను రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి అన్నారు. మండలకేంద్రంలో రైతు వేదిక దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడి రుణమాఫీ డబ్బులను పంపిణీ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణలోని అన్నదాతలు అందరికీ రైతు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులతో


రైతు వేదికలో రైతు రుణ మాఫీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.

కలసి స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మురళీధర్,ఎంపీడీవో రామకృష్ణ నాయక్,సొసైటీ చైర్మన్ మొగులయ్య, వ్యవసాయ శాఖ అధికారి వీరస్వామి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు, గోపాల్, నాయకులు బాల్ రెడ్డి,ఆనందం,జలీల్, ఎల్లయ్య, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతుబాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి

మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి


సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం.

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 18): తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణాలు మాఫీ చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లక్ష రూపాయల రుణమాఫీ హామీని అమలు చేస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి ఆద్వర్యంలో సంబురాలు నిర్వహించారు. ఎన్టీఆర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బిల్లపాటి.రాజశేఖర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాధం, సత్యనారాయణ, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కిషన్ నాయక్, మాజీ జడ్పీటీసీ పట్లోళ్ల మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీతో గ్రామాలలో సంబరాలు

● కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ● రైతు రుణమాఫీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

పూడూరు మేజర్ న్యూస్ (జులై 18): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మన్నెగూడ గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి రైతులతో కలిసి బైక్ ర్యాలీగా మండల కేంద్రంలోని రైతు వేదిక వరకు వెళ్లారు కాంగ్రెస్ శ్రేణులు స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. లక్ష వరకు లోను ఉన్న రైతు ఖాతాలో ప్రభుత్వం సొమ్మును ప్రభుత్వం జమ చేశారు. అనంతరం రేగడి మామిడిపల్లి గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషే


సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

కం చేసి నాయకులు స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా రైతు రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని కొనియాడారు కాంగ్రెస్ పార్టీ పేదల పక్ష అన్న రైతుల పక్షాన నిలబడుతుందని అన్నారు. అంచలంచలుగా 6 గ్యారంటీలను అమలు చేసి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈఓ, ఇంచార్జ్ అడిషనల్‌కలెక్టర్ సుధీర్, డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం, రఘునాథరెడ్డి, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఆరిఫ్ ఖాన్ ,లక్ష్మణ్, నాయకులు అజీమ్ పటేల్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య, సుభాన్ రెడ్డి, భూపతి రెడ్డి, తులసి ప్రభాకర్, మాజీ సర్పంచ్ కృష్ణ, మహిపాల్ రెడ్డి, పాండురంగారెడ్డి, తాసిల్దార్ రమాదేవి, ఏవో తులసి రామ్, ఏఈఓ రాంబాబు, మండల స్థాయి అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తనను మానసికంగా వేధించేందుకే కొందరు వ్యక్తులు బంజారాలతో కేసులు పెట్టించారు

బంజారాల దేవతా విగ్రహాల తొలగింపులో తనకు ఎలాంటి సమాచారం, సంబంధం లేదని స్పష్టం చేసిన కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జులై, 18): తనను మానసికంగా వేధించేందుకు కొందరు వ్యక్తులు బంజారాలను ఉసిగొల్పి పోలీసు కేసు పెట్టించారని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటనలో ఆమె మాట్లాడుతూ ఘట్‌కేసర్ మున్సిపాలిటీ 2వ వార్డు పరిధిలోని బ్యూటీనెస్ట్‌లో బంజారాల దేవతా విగ్రహాలను మున్సిపల్ సిబ్బంది తొలగించగా, ఆ విషయంలో ఎలాంటి సమాచారమే లేని తనపై కొందరు కుట్రపన్ని బంజారాలతో పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేయించి కేసులు పెట్టించారన్నారు. స్థానికంగా బంజారాల వెల్ఫేర్ ఆసోసియేషన్ ఏర్పడ్డ గత నాలుగు సంవత్సరాల నుండి వారికి తాను అండగా ఉన్నానని, ఈ విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. బంజారా సోదరులు వాస్తవాలను తెలుసుకోవాలని ఆమె కోరారు.

# ఊరురా కాంగ్రెస్ ప్రభుత్వానికి జేజేలు

● ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి


రుణమాఫి సంబురాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ రూరల్ మేజర్‌న్యూస్ (జులై 18): వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే రైతు రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం శ్రీకారం చుట్టడంతో జరిగిందని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తాండూరు మండల పరిధిలోని అంతారం గ్రామంలోని రైతు వేదికలో రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ వ్యాప్తంగా 8,763 మంది లబ్దిదారులకు గాను 50 కోట్ల 63 లక్షలపై చిలుకు రుణమాఫీ జరగడం హర్షించదగ్గ విషయమని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కూడా ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికే దక్కిందని అన్నారు. గత పదేళ్లుగా రుణమాఫీ పేరుతో రైతులను రుణమాఫీ పేరుతో మోసం చేసిందని,ఎంతో మంది రైతులు అప్పులపాలై చనిపోయిన సంఘటనలు గతంలో జరిగాయని గుర్తు చేశారు. నేటి నుంచి ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయం అంటే దండుగ కాదని పండుగగా మార్చింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అని అన్నారు. తాండూర్ లో సంక్షేమం, అభివృద్ధి రెండు కూడా సరిసమానంగా ఉంటాయని త్వరలో కూడా రైతులకు సాగు నీరు అందించే విధంగా ప్రాజెక్టులు పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో రవీందర్ గౌడ్, జడ్పీటీసీ దారసింగ్, మార్కెట్ సంఘము చెర్మన్ బల్ రెడ్డి, ఉత్తమ్ చందు, మేస్త్రి శ్రీనివాస్, రాజ్ కుమార్, శరన్ బసప్ప, వ్యవసాయ శాఖ అధికారి రుద్ర ప్రతాప్, ఏవో రజిత, ఏ ఏవోలు శ్రీనివాస్ శిరీష, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్


సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం.

మోమిన్ పెట్ మేజర్ న్యూస్ (జూలై 18):

ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ రైతులకు రుణమాఫీ చేసిందని మోమిన్ పెట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో రైతు వేదిక ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

గత ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తానని విడుదలవారీగా చేసిన డబ్బులు వడ్డీలకే సరిపోలేదని కానీ కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకున్నదన్నారు. ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని కాంగ్రెస్ రైతుల వైపు ఉందని దానికి నిదర్శనం రెండు లక్షల రుణమాఫీ అని స్పష్టం చేశారు. అప్పుడు టిఆర్ఎస్ నాయకులు నిందలు మోపే చర్యలకు పూనుకుంటున్నారని ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుభాష్ గౌడ్, మహంత్ స్వామి, మహేందర్ రెడ్డి, సురేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, మణెయ్య యాదవ్, ఈ వెంకటయ్య, వేమారెడ్డి ,మల్లారెడ్డి ,మహేందర్ చారి, గిరి సింగ్, బాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఏజాజ్ పటేల్, బాబు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘట్‌కేసర్ సిఐ సైదులుకు జన్మదిన శుభాకాంక్షలు

## తెలిపిన వేముల సంజీవ, టి.మహేష్

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జులై, 18): ఘట్‌కేసర్ సిఐ సైదులుకు ఉమ్మడి ఘట్‌కేసర్ మండల టీటీడిపి అధ్యక్షులు వేముల సంజీవ గౌడ్, యువ నాయకులు టి.మహేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో సీఐని కలిసి శాలువాతో సన్మానించి, కేక్‌కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీకాంత్, శేఖర్, ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.



# రైతుల రుణమాఫీతో దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా కాంగ్రెస్ ప్రభుత్వం

★గత పాలకులు రుణమాఫిపై ఇచ్చిన హామిని నిలబెట్టుకోకపోవడంతో బ్యాంకుల్లోనే పాస్‌బుక్కులు

★ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీతో రైతు కుటుంబాల్లో ఆనందం నింపిన సి.ఎం రేవంత్‌రెడ్డి

★ఇర్విన్‌లో రుణమాఫీ సంబురాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి





మాడ్గుల, మేజర్‌న్యూస్ ( జూలై 18):దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయని విధంగా రైతులకు ఏకకాలంలో 2లక్షల రూపాయల పంటరుణాలను మాఫీ చేసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుపక్షపాతిగా నిలిచిందని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం పదేండ్ల కాలంగా అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేస్తామని హామి ఇచ్చి, విడతల వారీ చెల్లింపులతో రైతులు పంటల సాగుకు తెచ్చిన బ్యాంకుల నుండి తెచ్చిన అప్పులు తీరక నేటికి వారి పట్టాదారు పాసుబుక్కులు బ్యాంకుల్లోనే మూలుగుతున్నట్లు ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామి మేరకు లక్ష రూపాయల లోపు రుణాల మాఫీ ప్రక్రియను గురువారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మాడ్గుల మండలం ఇర్వన్ గ్రామంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు స్థానిక రైతులతో కలిసి ముఖ్యమంత్రి చిత్రపటానికి ఆయన క్షీరాభిషేకం గావించారు. అదేవిధంగా ఇర్విన్ గ్రామ కూడలిలో నీటి సమస్య పరిష్కారానికి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ ఆధ్వర్యంలో సమకూర్చిన సింగిల్‌ఫేజ్ బోర్‌మోటార్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం బి.కె.ఆర్ మాట్లాడుతూ రైతుబిడ్డ అయిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల కష్టాలు, బాదలు తెలిసినవారు కాబట్టే రుణమాఫీకి శ్రీకారం చుట్టి ప్రజలకిచ్చిన హామిని నిలబెట్టుకున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజాపాలనకు ఆకర్షితులైన బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు భట్టు కిషన్‌రెడ్డి ఉద్ఘాటించారు. రాబోవు రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందడంతో పాటు కల్వకుర్తిని యోజకరవర్గం సమగ్రాభివృద్ధికి నోచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వార్డుసభ్యులు గాదెమోని మల్లేష్‌గౌడ్, చంద్రయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని శ్రీనివాస్‌రెడ్డి, పగడాల కొండయ్య, కాంగ్రెస్ మైనార్టీసెల్ మండల అధ్యక్షులు సయ్యద్ మీర్, పట్టణ కాంగ్రెస్ గౌరవాధ్యక్షులు బొడ్డు యాదయ్య, అధ్యక్షులు పి. శ్రీనివాస్‌గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, ఇర్విన్ గ్రామకమిటి అధ్యక్షులు మామిడి శివ, ఎన్‌ఎస్‌యుఐ అధ్యక్షులు సమీర్, ఇర్విన్, దిల్‌వార్‌ఖాన్‌పల్లి, రెడ్డిపురం గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రుణ మాఫీ పట్ల రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకుల సంబురాలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 18): కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామి మేరకు ఏకకాలంలో 2లక్షల రూపాయల రుణమాఫీకి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టడం పట్ల గురువారం కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు హీరాసింగ్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు, రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఏకకాలంలో రైతుల పంట రుణాలను మాఫీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జవహర్‌లాల్ నాయక్, తులసీరాం, రాంచంద్రనాయక్, వేణుగోపాల్, భాస్కర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు కూడా ఋణమాఫీ అందచేయాలి

**–ఎస్సీఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు చిల్కమర్రి నర్సింహ**



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 18) : తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి ఋణ మాఫీ చేయాడాన్ని ఎస్సీఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు చిల్కమర్రి నర్సింహ హర్షం వ్యక్తం చేస్తు మనస్పూర్తిగా స్వాగతిస్తున్నామన్నారు. ఉధ్యమ కారుడుగా మంచిని మంచిగానే చెడును చెడుగానే చూస్తు ఉధ్యమ కారుడుగా ఎప్పుడు వెనుకంజ వేయమన్నారు. పొలమున్న రైతులకు ఋణమాఫీ అందుతుంది కానీ గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, బలహీన వర్గాలకు చెందిన వారికి పొలంలేక భూస్వాముల దగ్గర పొలాన్ని కౌలుకు తీసుకుని సాగుచేస్తున్నారు వారు వ్యవసాయ అవసరాలకు బ్యాంకులో అప్పులు ఇవ్వక ఒడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి నానా కష్టాలు పడుతున్నారు వారి పరిస్థితిని ప్రభుత్వం గమనించాలి కౌలు రైతులకు కూడా రెండు లక్షల ఋణమాఫీని అమలు చేయ్యాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. తెలంగాణ రైతాంగానికి రేషన్ కార్డు, ఆదాపు పన్ను లాంటి కొర్రీలతో ఋణమాఫీని కొట్టే ప్రయత్నం చేయకూడదని ఈ సందర్భంగా చిలకమర్రి నర్సింహ అన్నారు.

# రైతు వేదికలో వైభవంగా రుణమాఫీ విడుదల కార్యక్రమం

## రైతులతో కలిసి సీఎం వీడియో సందేశాన్ని వీక్షించిన అధికారులు, నాయకులు





మంచాల, మేజర్ న్యూస్ (జులై 18) : మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం రైతులతో కలిసి మండల ప్రత్యేక అధికారి సుభాషిణి, పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, ఎంపీడివో బాల శంకర్, మండల వ్యవసాయ అధికారి జ్యోతిశ్రీ సీఎం రేవంత్ రెడ్డి వీడియో సందేశాన్ని వీక్షించారు. రుణమాఫీ వలన మండలంలోని మూడు వేల మంది రైతులకు లబ్ది చేకూరుతుందని మండల వ్యవసాయ అధికారి జ్యోతిశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మధుసూదన చారి, ఏఈ సత్యనారాయణ, ఏపీఎం శోభ, సీసీ జైపాల్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్‌లు వేణుగోపాల్ రావు, జెనిగె వెంకటేష్, రాంరెడ్డి, పంది రమేష్, సీఈవో శ్రీనివాస్, ఏఈవోలు సాయిసిరి, లింగస్వామి, సరిత, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 18) : తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో ఆపరేటివ్ సొసైటీ కార్పోరేషన్ చైర్మెన్‌గా బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్‌రెడ్డికి బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం పార్టీ కోసం శ్రమిస్తూ పార్టీలో కష్టపడే వారికి కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. తన ప్రమాణస్వీకారానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 18) : తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో ఆపరేటివ్ సొసైటీ కార్పోరేషన్ చైర్మెన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలు గ్రామాల నుంచి ముదిరాజ్ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఆంజనేయులుగౌడ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 18): బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా అల్లవాడ గ్రామానికి చెందిన తాళ్ల ఆంజనేయులుగౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ గురువారం ఆయనకు నియామక పత్రం అందజేశారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్ష్మినారాయణ, ఆడెట్ల శ్రీనివాస్, శర్వలింగం, మాణిక్యరెడ్డి, నాగరాజు తదితరులు ఉన్నారు.

## ఎవరి ఇంట్లో వారి వాహనాలు పార్కింగ్ చేసుకోవాలి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 18) : శంషాబాద్ మున్సిపల్ పరిధిలో మధురానగర్, ఆర్బీనగర్ తదితర కాలనీల్లో వీధులో తమతమ వాహానాలను పార్కింగ్ చేస్తు రోడ్డును పూర్తిగా ఆక్రమిస్తు కాలనీల్లో తిరిగే వాహానాలకు పాద చూరులకు తీవ్రమైన ఇబ్బందులు కల్గిస్తున్నారని ట్రాఫిక్ పోలీసులకు వచ్చిన ఫిర్యాదులతో శంషాబాద్‌లోని పలు కాలనీల్లో ట్రాఫిక్ పోలీసులు తిరిగి ఎవ్వరిల్లో వారి వాహానాలను పార్కింగ్ చేసుకోవాలని లేదంటే మీవాహానాలను స్టేషన్‌కి తరళించాల్సి వస్తుంది అపరాధ రుసుము వెయ్యాల్సి వస్తుందన్నారు. పోలీసులు హెచ్చరించారు.

## రైతువేదిక వద్ద ఋణమాఫీ సంబరాలు

కొందుర్గు మేజర్ న్యూస్ (జూలై 18 ) : కొందుర్గు మండల కేంద్రం రైతు వేధిక వద్ద రైతులు ఋణమాఫి సంబరాలు జరుపుకున్నారు. గురువారం మండల పరిధిలోని వివిద గ్రామాల రైతులు ఋణమాఫీ జరిగిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి షాద్‌నగర్ శాసన సభ్యులు, వీర్లపల్లి శంకర్ చిత్రపటాలపై పాలాబిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో ఏకకాలంలో లక్ష రూపాయల ఋణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని రైతులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారికి దన్యవాదాలు తెలిపారు.

# టెలికాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్ రెడ్డితో రైతుల ముఖాముఖి

## ప్రభుత్వం రైతుల రుణమాఫీ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన రైతులు





శంకర్పల్లి మేజర్ న్యూస్( జూలై 18) రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గురువారం రోజున రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమం మోకిలా రైతువేదికలో ఘనంగా జరిగింది. రుణమాఫీ చేసిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టెలి కాన్ఫరెన్స్లో రైతులు, అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మరియు మంత్రులు రైతులతో పెల్లి కాన్ఫరెన్స్ ద్వారా ముచ్చటించి తమ ప్రభుత్వం చేసే రుణమాఫీ సందేశాన్ని వినిపించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూపాయలు రెండు లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేస్తున్నామని వారు గుర్తు చేశారు. శంకర్పల్లి మండలంలో 2148 పంది రైతులకు గాను, మొదటి విడతలో రూ..11.62 పొట్ల రూపాయలు మాఫీ అయ్యాయని సంబంధిత అధికారులు తెలిపారు. రైతు రుణమాఫీ డబ్బులు నేరుగా రైతు అకౌంట్లోనే జమ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్, ఇంచార్జ్ ఏవో చైతన్య, మాజీ జెడ్పిటిసి గోవిందమ్మ, మాజీ సర్పంచ్లు పొడవు శ్రీనివాస్, నాయకులు ఉదయ మోహన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, బొల్లారం వెంకటరెడ్డి, మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ అమలుకు పకడ్బందీ చర్యలు

**– రైతులకు ఇబ్బంది లేకుండా, జిల్లా కేంద్రం, అన్ని బ్యాంకులలో హెల్ప్ డెస్క్ ఏర్పాట్లు – జిల్లా కలెక్టర్ శశాంక వెల్లడి**




రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూలై 18) : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన రైతు రుణమాఫీ పకడ్బందీగా జరగాలని కలెక్టర్ శశాంక అన్నారు. అందుకుగాను రైతులు అవసరమైన సేవలు అందించేందుకు జిల్లా కేంద్రం, అన్ని బ్యాంకులలో హెల్ప్ డెస్క్ ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ విషయమై... గురువారం రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులు వ్యవసాయ, సహకార, బ్యాంకర్లతో కలిసి రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమం తీసుకోవలసిన చర్యలపై, డిసిసి– డివిఎల్ ఆర్ సి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే, రైతు రుణమాఫీ కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు తేదీ12 డిసెంబర్ 2018, లేదా ఆ తరువాత మంజూరయిన లేక రెన్యువల్ అయిన రుణాలకు, 09–డిసెంబర్, 2023, తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. మొదటి విడత 1, లక్ష వరకు,రెండవ విడత 1,లక్షల 50 వేల వరకు, మూడవ విడత 2 లక్షల వరకు దశలవారీగా రుణమాఫీ కార్యక్రమం జరుగుతదన్నారు. జిల్లాలలో 49,741 మంది రైతులకు లక్ష లోపు రుణమాఫీ ద్వారా 278 కోట్ల 6 లక్షలు చెల్లించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని బ్యాంకులు, సహకార శాఖ బ్యాంకులు, సహకార శాఖ సొసైటీల ద్వారా రైతులకు నేరుగా వారి వారి ఖాతాలలో రుణమాఫీ సొమ్ము జమవుతుందని, ప్రతి బ్యాంకుకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు,

ఈ రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమంలో భాగంగా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కేంద్రం వ్యవసాయ శాఖ కార్యాలయంలో, మండల స్పెషల్ ఆఫీసర్లను, నియోజిక వర్గ స్పెషల్ ఆఫీసర్లను సంప్రదించేలా చర్యలు చేపట్టాలని అగ్రికల్చర్ అధికారులకు ఆదేశించారు. ఈ రైతు రుణమాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు, రెవెన్యూ, వ్యవసాయ, సహకార శాఖ అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు, అనంతరం డివిఎల్ ఆర్ సి సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఖరీఫ్, రబీకి సకాలంలో పంట రుణాలు చెల్లించాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గీతా రెడ్డి, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కుసుమ, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు,

# ఆగమాగంగా వట్టినాగులపల్లి ప్రభుత్వ పాఠశాల దుస్థితి..!

**– పట్టించుకోవడంలో అధికారులు, ప్రజా ప్రతినిధుల విఫలం – పెచ్చులూడుతూ ప్రమాదకరంగా పాఠశాల భవనం – చర్యలు తీసుకోవాలని కోరుతున్న బక్కనిసాయి**






గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 18) : పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లిలోని ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి నెలకొంది. నగరం నడిబొడ్డులో ఉన్న మున్సిపాలిటి.. అభివృద్ధిలో పరుగులు పెడుతున్న వట్టినాగులపల్లిలో మాత్రం ప్రభుత్వ పాఠశాల పరిస్థితి దారుణంగా మారింది. దీంతో విద్యార్థులు ఎప్పుడు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో రేలింగ్, స్లాబ్ పెచ్చులు ఊడి విద్యార్థుల మీద పడుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధిలో పరుగులు పెడుతున్న నార్సింగి మున్సిపాలిటీలో పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలపై సవితి ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు అవి చేస్తున్నాం, ఇవి చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రజా ప్రతినిధులు ఎక్కడకు పోయారని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి పరిస్థితులు తెలుసుకోవాల్సిన ప్రజా ప్రతినిధులు అధికారులు కనీసం అటు వైపు చూడకపోవడం దారుణమని ప్రజలు అంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంలో అధికార యంత్రాంగం విఫలమైందని తెలిపారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు నిద్రమత్తును వీడి వట్టినాగులపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పర్యటించి పాఠశాలకు మరమ్మతులు చేయించాలన్నారు.

**విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం – బీఆర్ఎస్ పార్టీ వట్టినాగులపల్లి అధ్యక్షుడు బక్కని సాయికుమార్**

నార్సింగి మున్సిపాలిటీలో ప్రజా ప్రతినిధులు, విద్యాధికారులు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలను పట్టించుకునే నాధుడే లేడని అసహనం వ్యక్తం చేశారు. ఈ పాఠశాల కట్టి ఎన్నో సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటిదాకా దానికి కనీసం మరమ్మతులు కూడా చేయించలేదన్నారు. నేటి పిల్లలు రేపటి పౌరులుగా మారాలంటే పాఠశాల సరిగా ఉండాలి కదా అని ఆయన ప్రశ్నించారు. ఈ పాఠశాలలో సుమారుగా 500 మంది విద్యార్థులు చదువుతున్నారని అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణమే మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

### ప్రశాంతంగా పాతబస్తీలో

# బీబీకా ఆలం భారీ ఊరేగింపు

- ఊరేగింపులో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి
- నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మొహార్రం పండుగలో భాగంగా పాతబస్తీలోని చారిత్రాత్మకమైన బీబీకా ఆలం ఊరేగింపు బుధవారం రాత్రి ప్రశాంతంగా ముగిసింది. 10వ రోజున చేపట్టిన బీబీకా ఆలం ఊరేగింపును పురస్కరించుకుని నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 2500 మంది పోలీసు అధికారులు,సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయడమేగాక, ట్రాఫిక్‌ను దారిమళ్ళించి,ప్రశాంతంగా బీబీకా ఆలం ఊరేగింపు కార్యక్రమం ముగిసింది. డబీర్‌పురాలోగల "బీబీకా ఆలం"నుంచి ప్రత్యేకంగా అలంకరించబడిన ఏనుగుపై ఉంచి "ఆలం"తో భారీ ఊరేగింపు ప్రారంభం అయింది. ఈ ఊరేగింపులో వేలాది మంది ముస్లిం సంతాపకులు పాల్గొని,చార్మినార్‌వద్ద తమ రక్తంను ఛిందించారు. ఈ ఊరేగింపు కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి శాంతికుమారి విచ్చేసి, ఊరేగింపులో ఏర్పాటు చేసిన బందోబస్తును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా బీబీకా ఆలంకు దట్టీలు సమర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ మొహార్రం పండుగ ఊరేగింపుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అందించిన అన్ని ఏర్పాట్ల ఎంతో బాగున్నాయని,పోలీసు శాఖ తరపునకూడా భారీ ఏర్పాట్లు చేపట్టడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ ఊరేగింపు దారుషిఫా,బడాబజార్,చార్మినార్,సాలార్‌జంగ్ వంతెనతోపాటు నగరంలోని పలు ప్రాంతాల మీదుగా సాగిన ఊరేగింపు మూసినది ఒడ్డున ఉన్న మసీదు – ఇ-ఇలాహి,చాధర్‌ఘాట్‌కు ప్రశాంతంగా చేరుకుంది. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరుగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అన్ని చర్యలు తీసుకున్నామని నగర పోలీస్ కమీషనర్ తెలిపారరు. ఈ ఊరేగింపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు సి.పి. విక్రమ్‌సింగ్ మాన్,నగర ట్రాఫిక్ అదనపు కమీషనర్ పి. విశ్వ ప్రసాద్,సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రాతోపాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గోల్కొండ కోటలోని శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారికి బోనాలను సమర్పించిన భక్తులు

- భక్తులతో క్రిక్కిరిసిపోయిన గోల్కొండ కోట పరిసర ప్రాంగణాలు
- వర్షంలోసైతం అమ్మవారికి బోనాలను సమర్పించిన భక్తులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః చారిత్రాత్మకమైన శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారి నాలుగో బోనంకు జంట నగరం నుంచేగాక,శివారు ప్రాంతాలు, జిల్లాల నుంచికూడ భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారికి సాక,నైవేద్యం,బోనంను సమర్పించి,తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు అమ్మవారి గర్భ గుడి ప్రాంగణాన్ని ఎంతో అందంగా ముస్తాబు చేశారు. గురువారం ఉదయంనుంచే అమ్మవారి ఆలయానికి భక్తులు తండోప తండాలుగా తరలివచ్చారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేకంగా అమ్మవారి బోనాలను నెత్తిమీద బోనం పెట్టుకుని,శిగాలు ఊగుతూ బోనంను తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా పోతరాజులతో అమ్మవారి తెట్టెలను భారీ ఊరేగింపుగా తీసుకుని వచ్చి, అమ్మవారికి సమర్పించారు. డప్పు వాయిద్యాలు....పోతరాజుల విన్యాసాలు....యువత కేరింతలు.....అమ్మవారికి సమర్పించే భారీ తెట్టెల ఊరేగింపు గోల్కొండ కోట మార్గం అంతా భక్తులతో కిటకిటలాడింది. గురువారం రాత్రివరకు వేలాది మంది భక్తులు తరలివచ్చినట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ అర్వింద్ మహేష్‌కుమార్,ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరాజు కోవెల,ఆలయ పూజారులు సాయిబాబా చారి,సురేష్ చారిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోల్కొండ డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## డిసిసి అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి



శామిర్ పేట,మేజర్ న్యూస్(జులై,18):కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రైతాంగానికి ఇచ్చిన మాట ప్రకారం రుణ మాఫీ అమలు చేసిందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ జడ్పి ఫ్లోర్ లీడర్ సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి అన్నారు.గురువారం మూడు చింతపల్లి రైతు వేదికలో రుణ మాఫీ అమలు పై సీఎం రేవంత్ రెడ్డి విడియో కాన్ఫరెన్స్‌లో ఆయన రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి పాల్గొన్నారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ రైతాంగ కుటుంబాలలో వెలుగు నింపే ఉద్దేశంతో ఇచ్చిన మాటను నిలబెడుతూ కాంగ్రెస్ పార్టీ సారధ్యంలోని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఇందిరమ్మ రాజ్యంలో రైతు ఋణమాఫీ కార్యక్రమాన్ని అమలు చేస్తూ.. మొదటి విడతగా 1 లక్ష రూపాయల లోపు ఋణాలను సుమారు 7వేల కోట్ల రూపాయలను రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగిందని హరి వర్ధన్ పేర్కొన్నారు..ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పండుగలా నిర్వహించాలనే ఉద్దేశంతో రాష్ట్రంలోని ప్రతి మండల కేంద్రంలో రైతు వేదికల వద్ద సంబరాలు జరుపుకుంటున్నారని అన్నారు. ఈకార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి రైతు సోదరులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మడమ తిప్పడం అనేది ఉండదని పేర్కొన్నారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రైతులను, వ్యవసాయ రంగాన్ని గాలికి వదిలేసిందని,10 ఏళ్ళుగా తీవ్ర నిర్లక్ష్యానికి గురైన రైతాంగానికి వెన్ను దన్నుగా నిలవాలనే సోనియా గాంధి, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ల దృష్టికి అప్పటి పిసిసి అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నేతలు రైతు ఋణమాఫీ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆ విజ్ఞప్తి మేరకు కాంగ్రెస్ అగ్ర నాయకులు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతు సోదరులకు 2 లక్షల వరకు ఋణమాఫీ అమలు చేస్తామని మ్యానిఫెస్టోలో పెట్టారు. రాష్ట్ర ప్రజానీకం కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టి అధికారంలోకి తీసుకు రావడంతో వారికి ఇచ్చిన హామీ మేరకు ఋణమాఫీ అమలు కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మూడు చింతల పల్లి మండలం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతుపాల్గొన్నారు.

## రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి

### • ఎమ్మెల్యే రాంమోహర్ రెడ్డి



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (జులై 18): దోమ మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులతో కలిసి రుణమాఫీ సంబరాల్లో డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతుబాంధవుడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణాలు మాఫీ చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ మనరాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేసినట్లు తెలిపారు. మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ యాదవ రెడ్డి, బంగ్లా యాదయ్య గౌడ్, దోమ మండల యూత్ ప్రెసిడెంట్ జి.శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసి లు రాము నాయక్ , రమేష్ గౌడ్, మాజీ సర్పంచులు అధికారులు ఏవో ప్రభాకర్ రావు, ఎంపీడీవో మహేష్ బాబు, ఏఈఓ కావ్య, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు గౌడ్, మొగులయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయడం కాంగ్రెస్‌కే సాధ్యం

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్





శామిర్ పేట మేజర్ న్యూస్(జులై,18): రైతు ను రాజు చేయడం కాంగ్రెస్ పార్టీ కే సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ అన్నారు.రైతు ఏకకాల 2 లక్షల రుణ మాఫీ కార్యక్రమంలో గురువారం అలియబాద్ రైతు వేదికలో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులు, రైతులతో కలిసి ఆయన పాల్గొన్నారు.అనంతరం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో లక్ష రూపాయలు వరకు రుణమాఫీ చేయడంతో రాష్ట్ర రైతులుతో పాటు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎ- బ్లాక్ అధ్యక్షులు వేణు గోపాల్ రెడ్డి, శామిర్పేట్ మండల అధ్యక్షులు శంకర్ గౌడ్ , తూంకుంట మున్సిపల్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, మోహన్, సుధాకర్, స్థానిక ప్రజాప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.

## ఐఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులు



నందిగామ వైష్ణవి,



జాదవ్ అర్జున్

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జులై 18): దుద్యాల మండల పరిధిలోని రక్తవైసవమ్మ తండాకు చెందిన జాదవ్ అర్జున్ ఐఐటీ రసాయన శాస్త్రం విభాగంలో గోరఖ్‌పూర్‌లో, పోలెపల్లి గ్రామానికి చెందిన నందిగామ వైష్ణవి ఐఐటీ మెకానిక్ విభాగంలో హైదరాబాద్‌లో సీట్లు సాధించారు. జాదవ్ అర్జున్ తండ్రి రామునాయక్ ఇటుక బట్టీలో కూలీ పని చేస్తూ జీవనం కొనసాగిస్తూ కుమారుడిని చదివిస్తున్నాడు. అదే విధంగా నిరుపేద కుటుంబానికి చెందిన వైష్ణవి ఐఐటీ సీటు సాధించింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు, కుటుంబ సభ్యులు విద్యార్థులను అభినందించారు.

## ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు

**మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్**



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జులై 18) : ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ హెచ్చరించారు. గురువారం శామీర్‌పేట మండలం తుంకుంట మున్సిపల్ పరిధిలోని ఎం ఎం రెడ్డి కాలనీలో పబ్లిక్ రోడ్డుపై నిర్మించిన డబ్బాను డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్సు టీమ్ బృందం పోలీసుల సహకారముతో కూల్చివేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. రోడ్డు పక్కన అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు, డబ్బులు ఏర్పాటు చేయరాదని సూచించారు. ఎమ్ ఎమ్ రెడ్డి కాలనీలోని పబ్లిక్ రోడ్డులో నిర్మించిన డబ్బాను తొలగించాలని కాలనీవాసులకు పలుమార్లు నోటీసు జారీ చేశామని తెలిపారు. రెండు దపాలుగా సమయం ఇచ్చిన తమ నోటీసులకు స్పందించకుండా ఉండడంతో తొలగించాల్సి వచ్చిందని చెప్పారు. ప్రభుత్వ స్థలాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన సహించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బోల్తాపడిన లారీ



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (జులై 18): ఓ లారీ బోల్తా పడిన సంఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్‌లో చోటు చేసుకుంది. నపరాతి లారీ కరణ్‌కోట్ నుండి తాండూరు వైపు వెళ్తున్న సమయంలో గౌతపూర్ సమీపంలో తాండూరు నుండి వస్తున్న లారీని తప్పించపోయి లారీ ఏ హెచ్ జె 6089 బొల్తాపడింది. బెల్కటూర్ గ్రామానికి చెందిన డ్రైవర్ ఈడిగి సైదులుకు స్వల్ప గాయాలు అయ్యాయి. మిగతా లేబర్ కుస్వామి,మాల లింగప్ప,పరశురాం, మాదిగ రాములుకు గాయాలతో బయటపడ్డారు. దీంతో లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు.

## బదిలీ ప్రధానోపాధ్యాయులు కిష్టప్పకు ఘన సన్మానం



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జులై 18): తాండూరు మండల పరిధిలోని చిట్టి ఘనపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 14 సంవత్సరాలు విధులు నిర్వహించిన ప్రధానోపాధ్యాయులకు కిష్టప్ప, ఉపాధ్యాయులు బల్రాజ్ భాను ప్రసాద్‌లను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని నేటి బాలరు రేపటి పౌరులైనన్ని వారి తీర్పు దిద్దడంలో నిత్య పాత్ర పోషిస్తారని గ్రామస్తులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ మంజూరని వెంకటయ్యరాములు గౌడ్,గ్రామస్తులు ప్రభాకర్ రెడ్డి రవి పటేల్ శివప్ప పటేల్ చంద్రశేఖర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి నవిత, బసిరెడ్డి ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, ప్రమోద్ కుమార్, నర్సింలు బలరాజ్ భాను కుమార్ పాల్గొన్నారు.

## సంస్కృతి కళాశాలలో ఘనంగా పాలిటెక్నిక్ ఓరియంటేషన్




ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జులై, 18): ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్‌లో గల సంస్కృతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఒకటో సంవత్సరం పాలిటెక్నిక్ విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ విద్యావేత్త, మెకానికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌రావు జాలాది పాల్గొని మాట్లాడుతూ సాంకేతిక విద్యలో వచ్చే మార్పులకు అనుగుణంగా కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు మారాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత సైకాలజిస్ట్ అభిషేక్ సింగం శెట్రి, సంస్కృతి డైరక్టర్ డా.మల్లాది రమాకాంత్‌రెడ్డి, ప్రొఫెసర్ శివకేశవరెడ్డి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## బ్యూటీనెస్ట్ కాలనీ పార్కు స్థలం కాపాడాలి

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జులై, 18): బ్యూటినెస్ట్‌లోని పార్కుస్థలం ఆక్రమణకు గురికాకుండా చూడాలని స్థానికులు మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. ఈ మేరకు ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో గల బ్యూటినెస్ట్ కాలనీలోని పార్కు స్థలాన్ని బంజారాలు ఆక్రమించి గుడి నిర్మాణానికి యత్నిస్తున్నారని, సదరు పార్కు స్థలాన్ని కాపాడాలని వారు కోరారు.

వన మహోత్సవంలో భాగంగా శామీర్ పేట మండలం,అలియాబాద్ లోని మార్కెట్ కమిటీ ఆవరణలో జిల్లా కలెక్టర్ గౌతం మొక్కను నాటడం జరిగింది.
ఫొటో రైటప్.. శామిర్ పేట మేజర్ న్యూస్.(జూలై,18):

